ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 08, డిసెంబర్ 2022 | 16 పేజీలు





# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం



16లో...

# రుణ మాఫీ.. అయ్యేనా?



**లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ**
**నాలుగేళ్లుగా ఎదురుచూపులు**
**కొత్త రుణాలకు నోచని రైతులు**
**హామీలు విస్మరించిన ప్రభుత్వం**

**వ్యవసాయ విభాగం, ఖమ్మం ప్రభాతవార్త :** 2018 ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులు తీసుకున్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయక పోవడంతో రైతాంగం ఎంతో ఆశతో ఎదురుచూస్తోంది. నాలుగేళ్లుగా రుణాలు మాఫీ చేస్తారని కళ్లు కాయలు కాచేలా చూస్తున్నారు.



ఏ రాజకీయ పక్షమైనా అధి కారంలోకి రావాలన్నా ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తాయి. అవకాశాన్ని బట్టి పరిస్థితులకు అనుగుణంగా కొన్ని అమలు చేస్తారు. మరికొన్నింటిని పక్కన పెడతారు. రాజకీయపక్షాల నైజం అందరికీ తెలిసిందే. ఇచ్చిన హామీలు అమలు చేస్తారని ప్రజలు ఆశించడం సర్వ సాధారణం. అవి అమలుకు నోచు కోకపోతే విమర్శలకు పాల్ప డడం, ఎదురుచూడడం పరిపాటి. 2018 ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రభుత్వం రైతులు తీసుకున్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయ కపోవడంతో రైతాంగం ఎంతో ఆశతో ఎదురుచూస్తుంది. నాలుగేళ్లుగా

2వ పేజీలో



2లో...

# సర్కార్ దవాఖానాకు.. సుస్తి

**పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రక్షాళన**

- కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో బయటపడ్డ వాస్తవాలు
- సిబ్బంది తీరుపై కలెక్టర్ సీరియస్
- సమయపాలన పాటించని సిబ్బంది
- అపరిశుభ్రతతో రోగుల అవస్థలు
- ఉదయం 11కు వస్తారు... ఒంటిగంటకు వెళ్లిపోతారు
- కొలువులేమో ఇక్కడ... సేవలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో
- తీరు మారకపోతే యాక్షన్ సీరియస్
- ప్రతీ రికార్డును క్షుణ్ణంగా తనిఖీ చేసిన కలెక్టర్

పాల్వంచ - ప్రభాతవార్త:
సర్కార్ దవాఖానకు సుస్తి చేసింది. అక్కడ పనిచేసే వారు సమయ పాలన పాటించడం లేదు. ఎక్కడి చెత్త అక్కడే పడేస్తున్నారు. అపరిశుభ్రంగా ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికైనా సుస్తు చేస్తే దవాఖానాకు వెళ్తారు... అలాంటిది దవాఖానకు సుస్తు చేసిందేంటా అని ఆలోచిస్తున్నారా... అదేనండి ఆస్పత్రి ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో ఆస్పత్రికి సుస్తు చేసిందనే చెప్పక తప్పదు.

# క్రమం తప్పిన నిర్మాణాలకు.. పరిష్కారమెప్పుడు ?

**భద్రతలేని హాస్టళ్లలో బాలికల చదువులెలా సాగాలి**
**అన్నిశాఖలూ కలిసి ఆలోచన చేయాలి**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక..,కెసిఆర్ సర్కార్ చేపట్టిన ఎన్నో సంస్కరణల్లో 2018- పంచాయతీరాజ్ చట్టం కూడా ఒకటి. స్థానిక పాలనలో అంతకుమునుపున్న అనేక లొసుగులు, లోపభూయిష్ట విధానాలను అరికట్టే ఉద్దేశ్యంతో.., ఇందులో చాలా మార్పులు చేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల పరిధిలో ఓ క్రమపద్ధతిలో భవన నిర్మాణాలుండాలని, అలానే పారిశుధ్యం వగైరా ప్రజాహితాంశాల్లో విప్లవాత్మక నిబంధనలు అమలులోకి తీసుకువచ్చారు. కానీ పట్టణంలో భాగంగా ఉన్న పేరాయగూడెం గ్రామ పంచాయతీలోని ఓ మూడంతస్థుల భవన నిర్మాణం విషయంలో కొనసాగుతున్న ప్రతిష్ఠంభనకు మాత్రం పరిష్కారం కనిపించడంలేదు.

పైగా ఇప్పటికే చెప్పుకున్నట్లు దీన్ని "గురుకుల హాస్టల్‌కి" అద్దెకి కూడా ఇచ్చేశారు. సమస్యల్లా ఏమంటే.,పంచాయతీల పరిధిలో నిర్మించే సమస్త భవనాల ఎత్తు నేలమీదనుంచి కేవలం 10మీటర్లు దాటరాదని, తాజా పంచాయతీరాజ్ చట్టంలోని 114 ఛాప్టర్ 3 వ

2వ పేజీలో



# అభివృద్ధి పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలి: కలెక్టర్

8లో...



# త్వరలో జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన

- బీఆర్ఎస్ కార్యాలయం, కలెక్టరేట్ ప్రారంభోత్సవం

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:
త్వరలో జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన ఖరారు కానుందని, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవం చేస్తారని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రైటర్‌బస్తీలో ఉన్న పార్టీ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు.




16లో...

# ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు

-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్

8లో...



# సర్కార్ దవాఖానాకు సుస్తి

(మొదటి పేజీ తరువాయి..)

అసలు సర్కార్ వైద్యం అందంటేనే ప్రజల్లో నమ్మకం అంతంత మాత్రంగానే ఉంది. అందులోనే డబ్బులున్నోళ్లు అస్సలు రారు... నిరుపేదలు, మారుమూల గ్రామాల్లో ఉండే పేదవారు ఖరీదైన వైద్య సేవలు పొందే స్థోమత లేకపోవడంతో సర్కార్ దవాఖానాలకు వస్తుంటారు. అందులోను లక్షల్లో జీతాలు తీసుకునే వైద్యులు, వేలల్లో జీతాలు తీసుకునే సిబ్బంది సమయానికి అస్సలు రారు. డాక్టర్ గారు వస్తారేమో... లైన్ పెద్దదైపోతుందేమో... మళ్లీ ఇంటికి వెళ్లే సరికి పొద్దుగూకుతుందేమోనని ఆదరా బాదరాగా మారుమూల ప్రాంతాల నుంచి ఆపసోపాలు పడుతూ వచ్చే నిరుపేదలకు తీరా సమయానికి ఆస్పత్రికి వచ్చినా అక్కడ వైద్యులుండరు... ఇదేంటని అడిగితే సార్ బయటికి వెళ్లారు. వచ్చేసరికి లేట్ అవుతుంది... వెయిట్ చేయండి... ఏంటి మళ్లీ మళ్లీ అడుగుతున్నావ్... ఉంటే ఉండు లేకపోతే పో... అంటూ సిబ్బంది చీదరింపులు భరిస్తూ డాక్టర్ గారు వచ్చేంత వరకు నిరీక్షించి వైద్యం చేయించుకొని వెళ్తుంటారు. ఇది ప్రతీ రోజు సర్కార్ దవాఖానాల్లో జరిగే తీరు. సర్కార్ ఆస్పత్రులంటేనే ఇలానే ఉంటాయని ప్రజలకు తెలిసిన విషయమే. ఎవరైనా పలుకుబడి ఉన్న వారైతే మాత్రం వారికి స్పెషల్ ట్రీట్‌మెంట్ ఉంటుంది. జిల్లా అధికారులు ఎవరైనా ఆస్పత్రిలో చేరితో మెరుగైన వైద్య సేవలు అందించి వారి వద్ద డాక్టర్లు, సిబ్బంది మార్కులు కొట్టేస్తుంటారు. కొందరైతే కేవలం జీతాల కోసమే పనిచేస్తున్నారన్నట్టు ఉంటారు. అయితే జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో జరుగుతున్న విషయాలు బట్టబయలయ్యాయి. ఆకస్మిక తనిఖీలో చాలా విషయాలు వెలుగుచూశాయి. జిల్లాబాస్ స్వయంగా వచ్చి ఆస్పత్రిని పరిశీలించిన తరువాత ఆయన సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రాకుండా సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై సీరియస్ అయ్యారు. విధులపట్ల అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. నిరుపేదలకు అందని ద్రాక్షలా మారిన వైద్యాన్ని ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా అందించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దవాఖానాలను మెరుగుపరుస్తుంటే సిబ్బంది నిర్లక్ష్యం వల్ల సర్కార్ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పోతోందని పలువురు చెప్తున్నారు.

**– కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో బయటపడ్డ వాస్తవాలు**

జిల్లా కేంద్రానికి అతి చేరువులో, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాల్వంచ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం ఎట్టకేలకు బయటపడింది. జిల్లా కలెక్టర్ ఇటీవల ఆకస్మికంగా తనిఖీ చేయడంతో అసలు విషయాలు బట్టబయలయ్యాయి. అసలు ఆస్పత్రి వ్యవహారం మొత్తం బయటపడినట్లైంది. అయితే సిబ్బంది, అధికారులు ఎంత దర్జాగా ఎవరూ రారులే... అయినా ఆస్పత్రిని చూడటానికి ఎవరొస్తారులే అనుకున్నారో ఏమో కానీ అసలు శుభ్రత అనేది లేకుండా ఉంది. ఎక్కడి చెత్త అక్కడే ఉంది. ఇదంతా చూసిన కలెక్టర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తీరును మార్చుకోకపోతే యాక్షన్ సీరియస్‌గా ఉంటుందని చెప్పారు. స్వయంగా కలెక్టర్ వచ్చి హెచ్చరిస్తేనే కానీ సిబ్బంది తమ విధులు ఎలా చేయాలో తెలియలేదంటూ ఇన్ని



తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్ (ఫైల్)

సంవత్సరాలు వారు ఏం చేస్తున్నారు, అసలు రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారో ఇట్టే అర్థమవుతోందని పలువురు చెప్తున్నారు. అయితే కలెక్టర్ విజిటింగ్‌కి వస్తున్నట్లు ముందుగా తెలియని సిబ్బంది మాత్రం తాపీగా తమ విధులకు హాజరవుతున్నారు. డ్యూటీటైం కంటే ఉదయం 11 గంటలకు వచ్చి మరలా ఒంటిగంటకు వెళ్లిపోతున్నారు. రిజిస్టర్‌లో మాత్రం వారు రోజంతా డ్యూటీ చేస్తున్నట్లు సంతకాలు చేస్తున్నారు. ఇది గమనించిన కలెక్టర్ సిబ్బంది తీరు, ఆస్పత్రి నిర్వహణపై ఫైర్ అయ్యారు. ఆస్పత్రికి చెందిన అన్ని రికార్డులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతీ వార్డుకు వెళ్లి మరీ సిబ్బంది తీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులే స్వయంగా చెప్పిన మాటలు విన్న కలెక్టర్ అవక్కాయ్యారు. వారికి అందిస్తున్న సేవలను చూసి కలెక్టర్ సారూ సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. వెంటనే వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.

**– అందరికీ బయోమెట్రిక్ ద్వారా జీతాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశం...**

ఇన్ని రోజులు మాన్యువల్ పద్ధతిలో... అంటే సిబ్బంది, వైద్యులు ఆస్పత్రికి వచ్చినట్లు రిజిష్టర్‌లో సంతకాలు చేస్తే చాలు... ప్రతీ నెలా వేతనాలు అందుతాయి. అసలు రిజిస్టర్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో వారు విధుల్లో ఉన్నట్లే ఒకేసారి సంతకాలు చేసేసి సిబ్బంది, వైద్యులు బయటికి వెళ్లిపోయినా అడిగే నాథుడే ఉండడు. సిబ్బంది తీరును, ఆస్పత్రి నిర్వహణను తనిఖీ చేసిన కలెక్టర్ ఇక ఈ పద్ధతికి స్వస్తి పలకాలని ఖరాఖండిగా చెప్పేశారు. సిబ్బంది పనితీరు మెరుగుపడాలంటే బయోమెట్రిక్ విధానం ఒక్కటే మార్గమని కలెక్టర్ ఆదేశించారు. బయోమెట్రిక్ విధానం వల్ల ఖచ్చితంగా సిబ్బంది వేలిముద్రలు వేస్తేనే అటెండెన్స్ పడుతుంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో నైనా థంబ్ పెట్టడానికైనా సిబ్బంది ఆస్పత్రిలో ఉండక తప్పదనే చెప్పాలి.

**– ప్రతీరోజు వార్డుల్లో రౌండ్స్‌కు వెళ్లాలి...**

స్పెషల్ వార్డుల్లో రోజు రౌండింగ్ చేయాలని, డెలివరీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ అలసత్వంపై హెచ్చరికలు జారీ చేశారు. జీతాలు ఎందుకు తీసుకుంటున్నారు... రోగులకు వైద్య సేవలు అందించకపోతే విధుల నుంచి తొలగిపోండి, ఇకనైనా మార్పులు రాకపోతే భవిష్యత్తులో చర్యలు తప్పవంటూ కలెక్టర్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కొలువులు అంటే ప్రజలకు సేవ చేయడమేనని, ప్రజలకు సేవ చేయలేనప్పుడు ఇంకా విధులు చేయడం ఎందుకని, కేవలం జీతాలకే పనిచేస్తే ఊరుకోనని, మెరుగైన సేవలు అందించకపోతే ఎంతటి వారిపైనా సరే యాక్షన్ సీరియస్‌గా తీసుకుంటానని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

# రుణ మాఫీ అయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి..)

రుణాలు మాఫీ చేసా్తరని కళ్లు కాయలు కాచేలా చూస్తున్నారు. పంటల సాగు నిమిత్తం ఒక్కొక్క రైతు రూ. 35 వేల నుండి లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్నారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, వాణిజ్య బ్యాంకుల నుండి రుణాలు పొందారు. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం తప్పనిసరి పరిస్థితుల్లో రుణాలు తీసుకుని పంటలు సాగు చేశారు. పలు ప్రతిబంధకాల కారణంగా పంట దిగుబడి తగ్గి నష్టపోయినప్పటికీ భరించారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందేమోనని భావిస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ఎన్నో పర్యాయాలు ఆందోళన చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో స్పందించిన ప్రభుత్వం రూ. 25 వేల లోపు రుణం తీసుకున్న రైతుల వివరాలు తీసుకుని వారికి రుణమాఫీ చేసింది. రూ. 25 వేలు రుణం తీసుకున్న రైతులు గ్రామాల్లో చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. లెక్కలను పరిశీలిస్తే నూటికి 10 మందికి మాత్రమే రుణమాఫీ జరిగినట్లు సమాచారం. ఎక్కువ మంది రైతులు రూ. 35 వేలకు పైగానే రుణాలు తీసుకున్నట్లు లెక్కలు చూపుతున్నాయి. ఈ క్రమంలో రుణాలు మాఫీ అవుతాయేమోనని రైతులు భావిస్తూ చెల్లించడం లేదు. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రుణాలను చెల్లించని రైతుల ఖాతాలను బ్యాంకర్లు హోల్డ్‌లో ఉంచుతున్నారు. ఈ నేపథ్యంలో లావాదేవీలు నిలిచిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి ఖాతాలను రెన్యువల్ చేయించుకున్నారు. లావాదేవీలను నిర్వహించుకుంటున్నారు. రైతుబంధు పథకం పెట్టుబడి పైకం మినహాయిస్తే రైతుల ఖాతాల్లో ఎలాంటి పైకం జమ అయినప్పటికీ బ్యాంకర్లు లోను కింద జమ చేసుకుంటున్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి వచ్చిన పైకం నేరుగా ఖాతాల్లో జమ కాగానే బ్యాంకుల్లో తీసుకున్న రుణం కింద జమ చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తీసుకున్న రుణం చెల్లించాలని కొందరు బ్యాంకర్లు నోటీసులు ఇస్తున్నట్లు రైతులు అంటున్నారు. కొత్తగా పంట రుణాలు కూడా ఇవ్వడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో పలువురు రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తెచ్చుకుని వ్యవసాయానికి పెట్టుబడి పెట్టి పంట సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. పంట దిగుబడి వచ్చిన తరువాత వచ్చిన లాభం వడ్డీలు చెల్లించేందుకే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రుణాలు పొందలేక అప్పు తెచ్చి వ్యవసాయం చేయాలంటే రైతులకు భారమైంది. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోతే రైతులు రుణాలు చెల్లించేవారు. రూ. 25 వేలలోపు రుణం తీసుకున్న వారికి మాఫీ కావడంతో తమకు కూడా మాఫీ అవుతుందేమోనని రైతులు ఆశతో ఉన్నారు. అందుకే తీసుకున్న రుణాల వడ్డీలను చెల్లించి ఖాతాలను రెన్యువల్ చేయించుకుంటున్నారు. ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలులో భాగంగా ఏకకాలంలో పంట రుణాలను మాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందొద్దు

**– రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ప్రభాతవార్త:




విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళన చెందకుండా ఉండాలని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 నెలల పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు చేపట్టనున్న ప్రేరణ సదస్సుల ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యతోనే గౌరవం లభిస్తుందని, అందుకే విద్యతో పాటు మంచి నడవడికను పెంపొందించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్‌తో పాటు నాయకులు మూల మధుకర్ రెడ్డి, ఆంగోతు శ్రీకాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమం తప్పిన నిర్మాణాలకు పరిష్కారమెప్పుడు ?

క్లాజ్‌లో స్పష్టంగా పొందుపరిచారు. " 300 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణంలో.,కింది అతస్థుతో కలిపి ఈపైన రెండు అంతస్థుల నిర్మాణానికి మాత్రమే గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతించుటకు అధికారమున్నది" ఇదే పదాలు ఆ ఛాప్టర్‌లో ఉన్నాయి. కానీ ప్రస్తుత హాస్టల్ భవనం మాత్రం అనుమతులు లేకుండా మరో అంతస్థుని అదనంగా నిర్మించారు. ఇది నిబంధనలకు విరుద్ధం. ఈ విషయంలో పంచాయతీ వారికి–భవన యజమానికీ మధ్యన కరోనాకి ముందునుంచీ అంతర్గత పోరు సాగుతున్నది. ఈచర్య అక్రమమంటూ నోటీస్‌లిచ్చామని కూడా అధికారులు చాలాకాలంగా చెబుతున్నారు. ఐతే తాజాగా మళ్ళీ ఇది చర్చనీయాంశమయిన వేళ.., పేరాయగూడెం కార్యదర్శి శ్రీరామ్మూర్తిని వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా., సదరు యజమానికి మళ్ళీ నోటీస్‌లిచ్చినట్లు పేర్కొన్నారు.

**కార్యదర్శికి చట్టం ఇచ్చిన అధికారాలు :**

అదే ఛాప్టర్ 114లోని 8 వ క్లాజ్ కింద ఇలాంటి సమస్యల పరిష్కారానికి కూడా తెలంగాణా పంచాయతీరాజ్ చట్టం–2018 లో దారి చూపించారు. " గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఏదయినా అనధికారిక భవనము లేదా అప్పటకే అనుమతింపబడిన భవన నిర్మాణ ప్లానులో ఏదేని అతిక్రమణలు కనుగొన్నచో.,లేక " ఈ నిబంధనలకు విరుద్ధంగా అధికారులే ఏదేని అనుమతులు ఇచ్చినచో " 275 వ పరిచ్ఛేదము కింద వీటిని రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ బాధ్యత వహించవలెను. ఇదీ ఈ చట్టంలో విధించబడిన షరతులు. ఇక్కడ "గ్రామ పంచాయతీ మొత్తం బాధ్యత వహించవలెను" అని అన్నారు తప్ప..,కేవలం పంచాయతీ కార్యదర్శో, లేక కార్యనిర్వహణాధికారో అని అనలేదంటే ఇక్కడ వైయక్తిక బాధ్యత అనే కదా. (ఈ మాట ఎందుకు అనాల్సివచ్చిందంటే అశ్వారావుపేట పంచాయతీలో ప్రస్తుతం ఈ అంశంలోనే సందిగ్ధం నెలకొన్నది. ఇళ్ళ అనుమతులకు పాలకమండలికి బాధ్యత లేదని, తానదే నిర్ణయాధికారమని ఈఓ అంటున్న నేపథ్యం వల్ల ఈ ప్రస్తావన తెచ్చాము. ఇదిక్కడ అప్రస్తుతమైనందున మరో వ్యాసంలో పూర్తిగా విశ్లేషించడం జరుగుతుంది).

**పంచాయతీ నోటీస్‌లకు స్పందించకపోతే ఏం చేయాలి ?**

తెలంగాణా పిఆర్‌ఎక్ట్ 134, 135 ఛాప్టర్లలో ఈ అంశానికి సంబంధించిన సూచనలు ఉన్నాయి. "ఈచట్టముచే గానీ, ఈ చట్టకింద జారీచేసిన ఏదైనా నోటీస్ లేదా, ఇతర ప్రొసీడింగ్స్‌చే ఏదేని సమాచారం కోరినసందర్భంలో దానికి స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం గానీ..,తప్పుడు సమాచారం అందించడం గానీ చేస్తే..,అ oదుకు బాధ్యులైన వారికి రూ.5వేల జరిమానా విధించవలెను" అని పేర్కొన్నారు. అంతేకాదు సుమా..,అక్రమ నిర్మాణం విషయంలో కూడా కఠిన నిబంధనలు విధించారు. సరే.,అందులో చెప్పినట్లు కూల్చివేతలు సాధ్యమా అంటే సాధ్యం కాదు. కానీ తరువాతి నిర్మాణాలకైనా కనీసం భయం ఉండాలి కదా. ఈ హాస్టల్ భవనం విషయంలో ఈ అంశాలన్నీ వర్తిస్తాయి. మరి ఇన్ని పగడ్బందీ చట్టాలుండి కూడా అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూస్తుంటే ఇదే లోకువ కాకుండా ఉంటుందా. కాబట్టి కార్యదర్శి ఈ చట్టం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను వాడుకోవాలి. ఫైర్ సేఫ్టీ విషయంలో కూడా సంబంధిత శాఖ వారు స్పందించాల్సి ఉంది. ఎవరైతే గురుకుల హాస్టల్‌ని నిర్వహిస్తున్నారో..,వారైనా తమ వద్ద ఉన్న 300కి పైగా పిల్లల సంరక్షణ గురించి ఆలోచించాలి. మురుగునీటి పరిష్కారానికి సెక్రటరీ చొరవ చూపాలి. చూడ్డానికి ఇది చాలా చిన్న సమస్యగా ఉండొచ్చు. మూడంతస్థుల భవనంలో వసతి పుచ్చుకొంటున్న బాలికల భద్రతకూడా చాలా ప్రధానం. అందువల్ల ఈఒక్క అంశంమీదనే ప్రభాతవార్త కథనాలను అందిస్తుంది.

# ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతమ్


క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ అనిత, తహశీల్దార్ అరుణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

***వైరా,డిశెంబర్07,ప్రభాతవార్త:***

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇండోర్‌స్టేడియం, మినీ స్టేడియం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏరనపడిన వైరా మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించిందని, మున్సిపాలిటీలో సమీకృత మాంసాహార, శాఖాహార మార్కెట్‌లో, ఇండోర్ స్టేడియంలో లాండ్ టెన్నీస్, ఓపెన్ జిమ్, ప్రహారీ వంటి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో డంపింగ్‌సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వార్డుల్లో పారిశుద్ధ్యం లోపం లేకుండా పనులను పర్యవేక్షించాలని, కమీషనర్‌ను ఆదేశించారు. అనంతరం వైరా తహశీల్దార్ కార్యాలయంలో

# సర్పంచ్, గుమస్తా నిర్లక్ష్యంతో బాలుడు మృతి

***ప్రభాతవార్త, ఖమ్మం రూరల్***

మండల పరిధిలోని పడమటి తండాలో పంచాయతీ గుమ్మస్తా, సర్పంచ్ నిర్లక్ష్యం కారణంగా అభం శుభం తెలియని రెండేండ్ల బాలుడు మృతిచెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పడమటి తండా గ్రామానికి చెందిన భూక్యా వీరా, నిర్మలకు రెండేండ్ల మణికంఠ అనే బాలుడు ఉన్నాడు. గ్రామానికి చెందిన భూక్యా పవన్ పంచాయతీ ఆఫీస్‌లో గుమ్మస్తాగా పనిచేస్తున్నాడు. పవన్ గ్రామంలో దోమల నివారణకు మందు పిచికారి చేసి మిగిలిన మందును పంచాయతీ ఆఫీస్‌లో పెట్టకుండా తన



ఇంట్లోనే ఉంచాడు. పక్కింట్లో నివాసం ఉంటున్న భూక్యా వీరా కుమారుడు ఆడుకునేందుకు తరచూ పవన్ ఇంటికి వెళ్తూ ఉంటాడు. అదే విధంగా మంగళవారం సాయంత్రం పవన్ ఇంటికి ఆడుకునేందుకు వెళ్లి అక్కడే బాటిల్‌లో నిల్వ ఉన్నదోమల మందును తాడాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచాడు. రెండేండ్లకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడిపెట్టించాయి. బాలుడు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మణికంఠ మృతికి కారణమైన పంచాయతీ గుమ్మస్తా, సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.

# వితంతు పెన్షన్‌ను మంజూరు చేసి వృద్ధురాలిని ఆదుకోవాలి

**అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...**

***కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు తాళ్లూరి పుల్లమ్మకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ అధికారులను బుధవారం కోరారు. ఆమె భర్త మరణించి మూడు సంవత్సరాలు అయినప్పటికి ఇంత వరకు పెన్షన్ మంజూరు చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగి



అధికారుల చుట్టూ అనేకమార్లు తిరిగిన ఆమె గోడును వారు ఆలకించలేదని శ్రీను యాదవ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ విషయంను ఇటు ప్రభుత్వం అటు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెన్షన్ మంజూరు చేసి ఆమెను ఆదుకోవాలని కోరారు. పెన్షన్ కోసం తిరిగి తిరిగి అనారోగ్యం భారినపడిన వృద్ధురాలు పుల్లమ్మ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పుల్లమ్మ గోడును అధికారులకు విన్నవించగా వారు సానుకూలంగా స్పందించిన్నట్లు శ్రీను యాదవ్ తెలిపారు.

# మొక్కల పెంపకం, సంరక్షణలో కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలి

***కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:***

నర్సరీలలో మొక్కల పెంపకానికి అవసరమైన బ్యాగ్ ఫిల్లింగ్ పనులను వేగవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని అడిషనల్ ఆర్డీవో శిరీష కోరారు. కామేపల్లి మండలం కొత్త లింగాల, ముచ్చర్ల పంచాయితీలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యాక్ ఫిల్లింగ్ పనులను కూడా పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. మొక్కల పెంపకం సంరక్షణలో పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. హరితహారం,



ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. తద్వారా నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఎన్



గుప్తా, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్‌లు జె. లూసీ, కాంతమ్మ, పంచాయితీ కార్యదర్శి బి. రవికుమార్, టిపి సుప్రియ, ఎఫ్ఏలు మంజుల, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

***ఇల్లెందు, ప్రభాతవార్త :***

సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. లక్ష చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ లబ్దిదారునికి అందజేశారు. ఇల్లెందు మండలం కొమరారం, మాణిక్యారంకి చెందిన బి. జోష్ణకోమలికి సీఎం సహాయనిధి నుంచి రూ. లక్ష ఎల్‌వోసీ మంజూరీ అయింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి నుంచి అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆపద్బందులాగా ఆదుకుంటుందని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు యలమద్ది రవి, ఖమ్మంపాటి రేణుక, కౌన్సిలర్ అంకెపాక నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు




***టేకులపల్లి, ప్రభాతవార్త:***

మండలంలోని వెంకట్యాతండ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన కొత్తగూడెం నుండి ఇల్లందు వైపు వెళ్తున కారును ఎదురుగా ద్విచక్రవాహనపై వస్తున్న పాల్వంచ శివనగర్‌కు చెందిన పెనుగొండ శ్రీనివాస్, సుజాతను ఢీ కొనడంతో తీవ్ర గాయాలైయ్యాయి. గాయపడ్డ దంపతులకు బలమైన గాయాలు కావడంతో 108 వాహనంలో కొత్తగూడెం వైద్యాశాలకు తరలించినట్లు సులానగర్ ప్రాథమిక వైద్యులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

***నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:***



కొత్తకొత్తూరు గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోదులబండ గ్రామంకు చెందిన మల్లిఖార్జున్ అనే వ్యక్తికి గాయాలైనాయి. కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన ఒక వ్యక్తి తప్పతాగిన మైకంలో సైకిల్ పై వేగంగా వచ్చి మోటార్‌సైకిలిస్టు మల్లిఖార్జున్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మల్లిఖార్జున్‌కు చేతులకు, ముఖంకు గాయాలైనాయని స్దానికులు తెలిపారు.

# రాజేశ్వరమ్మకు నివాళులు అర్పించిన కలెక్టర్

***వైరారూరల్,డిశెంబర్07,ప్రభాతవార్త:***



వైరా మండలం కొండకొడిమ గ్రామంలో బుధవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు సతీమణి కొండబాల రాజేశ్వరమ్మ అంత్యక్రియలు ముగిశాయి. కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరమ్మ మరణించిన వార్త తెలుసు కున్న జిల్లా కలెక్టర్ పి. గౌత ^మ్, మాజీ శాసనసభ్యులు బానోతు చంద్రావతి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సిపిఐ నాయకులు బానోతు విజయబాయితో పాటు పలువురు బుధవారం కొండకొడిమ గ్రామంలో జరిగిన రాజేశ్వరమ్మ అంత్యక్రియల్లో పాల్గొని ఆమెకు నివాళులు అర్పించారు.

# గ్రీన్‌పార్క్ అభివృద్ధి కోసం రూ.50వేలు వితరణ



***వైరారూరల్,డిశెంబర్07,ప్రభాతవార్త:***

ఎంపి జోగినపల్లి సంతోష్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని వైరా మండలం పాలడుగు గ్రామంలో నిర్మించే గ్రీన్‌పార్క్ అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఏవో డాక్టర్ కేసగాని రాజశేఖర్‌గౌడ్ బుధవారం రూ. 50వేలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ జన్మదినం నేపద్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజశేఖర్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా హరిత సంకల్పాన్ని భుజానికి ఎత్తుకున్న సంతోష్‌కుమార్ ఎందరికో ఆదర్శనీయుడన్నారు. వృక్ష వేదం పుస్తకం ద్వారా అరుదైన మొక్కల జాతులను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గతంలో ఆయన ప్రోత్సాహంతో జిల్లాలోని ప్రతి గుడిలో నాటామన్నారు. ఆయన జన్మదినానినన పురస్కరించుకొని తన స్వగ్రామంలో గ్రీన్‌పార్క్ అభివృద్ధి కోసం రూ. 50వేలు వితరణగా ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పార్క్ అభివృద్ధి కోసం నగదు వితరణ చేసిన డాక్టర్ కేసగాని రాజశేఖర్‌గౌడ్‌ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాసాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులను అభినందించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




ఖమ్మంలో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాలకు మధ్య జరిగిన బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనబర్చి అన్ని విభాగాలలో పతకాలను సాధించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్‌రాజ్ పథకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్ జీ.వి.రామిరెడ్డిలను అభినందించారు. అనంతరం రోహిత్‌రాజ్ మాట్లాడుతూ .. 11,12 తేదీలలో హైద్రాబాద్ ఎల్.బీ.స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా పాల్గొని పతకములను తీసుకురావాలని సూచించారు. క్రీడల ద్వారా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడమే కాకుండా శారీరక, మానసిక రుగ్మతలు కూడా తొలగి ఆరోగ్యంగా ఉండవచ్చునని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. అన్ని విభాగాలలో పభాగాలలో పథకాలను సాధించడానికి కారణమైనటువంటి సిటీస్టైల్ జిమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డిని ఏఎస్పీ రోహిత్‌రాజ్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఏజెన్సీ ఆణిముత్యానికి సన్మానం

**-రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన అమ్రిన్‌ను**

**సన్మానించిన డా.తెల్లం, ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్త గూడెంలో నిర్వహించిన రన్నింగ్, అథ్లెటిక్స్ విభాగాలలో భద్రాచలం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో 9వ చదువుతున్న ఎస్కే అమ్రీన్ అండర్ -14 షాట్‌ఫుట్ విభాగంలో గోల్డ్‌మెడల్, 600 మీటర్‌ల రన్నింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిదంగా తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ డిశంబర్ 5,6 తేదీలలో హైద్రాబాద్‌లో నిర్వహించిన గచ్చిబౌలిలో రాష్ట్రస్థాయి కాంపీటీషన్‌కు ఎంపికై రాష్ట్ర స్థాయి షార్ట్ ఫుడ్ విభాగంలో తృతీయ స్థానంలో గెలిచి కాంస్య పతాకాన్ని కైవసం చేసుకుంది. అలాగే నేషనల్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై మధుప్రసాద్ బుధవారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు వెళ్ళి అమ్రీన్‌ను అభినందించి మెడల్‌ను బహూకరించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు ప్రత్యేకంగా అమ్రీన్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్రస్థాయిలో తెలంగాణకు పేరు తెచ్చి, అలాగే జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అవ్వడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అంతర్జాతీయ స్థాయికి కూడా రాణించి గెలిచి మెడల్స్ సాధించి తెలంగాణకు, భద్రాచలం పట్టణంకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కోచ్ జే.గిరిప్రసాద్‌ను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపల్, అమ్రిన్ తండ్రి ఎస్కే మస్తాన్, బాలాజీ పాల్గొన్నారు.



# దళితులు సాగుచేసుకుంటున్న భూములకు హక్కు కల్పించాలి

**-కమీషన్ లేకుండా దళితులందరికి**

**దళిత బంధు అందించాలి**

**-నర్సాపురంలో ప్రధాన రహదారిపై**

**దళితుల ధర్నా**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో స్వాతంత్ర్యం రాకముందు నుండి పేద దళితులు సాగు చేసుకుంటున్న భూములకు సర్వే నిర్వహించి పట్టాలు అందించాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆద్వర్యంలో బుధవారం నర్సాపురం గ్రామంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి రాయపూడి యేసురత్నం, కోటేశ్వరరావులు మాట్లాడుతూ .. దళితులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఎన్నో సార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేదని, స్థానిక రెవెన్యూ కార్యాలయంలో దళితుల సమస్యలపై అదికారులకు విన్నవించుకున్నా పట్టించుకునే నాధుడే లేడని వారు ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా దుమ్ముగూడెం మండలంలో భూములను నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న దళిత కుటుంబాలకు ఆ భూములపై ఎటువంటి హక్కు కల్పించకపోవడం పట్ల దళితులు ఆవేదన చెందుతున్నారని సంబంధిత అదికారులు స్పందించి దళితులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని దళితులందరికి అందించాలని, కమీషన్ లేకుండా దళిత బంధు పథకం అందించాలని వారు అన్నారు. అలాగే నర్సాపురం గ్రామంలో ఐకేపీ ద్వారా గతంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పునఃప్రారంభించి ఈ ప్రాంత రైతులు పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు శ్రీను, బి.విజయరావు, కే.ముత్తయ్య, కనుకు మోహన్‌రావు, కాళ్ళ కృష్ణ, పొడుతూరి వెంకటయ్య, కామేశ్వరి, సామ్రాజ్యం, చిట్టిమళ్ళ వెంకన్న, పెంటయ్య, నాగమణి, వన్నాల మార్పు దళితులు, రైతులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో ముక్కోటికి ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

**-పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్లను**

**పరిశీలించిన ఈవో శివాజీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని భద్రాచలం దేవస్థానం ఈవో శివాజీ పర్ణశాల దేవాలయ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన సిబ్బందితో కలిసి పర్ణశాల దేవాలయాన్ని సందర్శించారు. ఈ నెల 23 నుండి 02వ తేదీ వరకు జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు పర్ణశాలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా పర్ణశాల దేవాలయంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ .. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో వచ్చే భక్తులకు క్యూలైన్లు, త్రాగునీరు, తదితర సౌకర్యాలను అందించాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని, భక్తులకు స్వామి వారి దర్శనం త్వరితగతిన జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే జనవరి 1వ తారీఖు సాయంత్రం గోదావరి నందు జరిగే స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, హంస వాహనం తయారీ తదితర కార్యక్రమాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పర్ణశాల దేవాలయ పరిసర ప్రాంతాలలో శానిటేషన్, క్లోరినేషన్ పనులు ప్రతిరోజు చేయించాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది నిరంజన్, ప్రసాద్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రేగాకు ఆహ్వానం

సారపాక, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో బ్రిలియంట్ ఆవరణలో ఈనెల 9వ తేదీన జరిగే షటిల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు వచ్చి రిబ్బన్ కటింగ్ చేసి ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించాలని సారపాక యూత్, పీఏసీఎస్ ఛైర్మెన్ బిక్కసాని శ్రీను, మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి గుల్ మొహమ్మద్, మండల యూత్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, శివ, మోహన్ తదితరులు ఆహ్వాన పత్రం సమర్పించారు. ఈ టోర్నమెంట్ ఈనెల 9 నుండి 11 వరకు జరుగుతుందని, ఆసక్తి కలిగిన క్రీడాకారులు అందరూ పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకొని ఎంట్రీ స్లిప్ తీసుకోవాల్సిందిగా సూచించారు. మొదటి ప్రైజ్ మనీ రూ.10,వేలు, రెండవ ప్రైజ్ మనీ రూ.5000 అని నిర్ణయించారు.



## నెహ్రూ క్రికెట్ కప్‌లో ఎస్ఆర్ లెవెన్, బ్లూకాప్స్ జట్ల మధ్య పోటీ

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం 27 నెహ్రూ కప్‌లో బుధవారం ఎస్ఆర్ లెవెన్, బ్లూకాప్స్ జట్ల మధ్య నిర్వహించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ లెవెన్ జట్టు 103 పరుగులు చేశారు. 104 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన బ్లూ కాప్స్ జట్టు 9 వికెట్లు కోల్పోయి 97 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయ్యారు.

# బిజెపి బలోపేతానికి పాటుపడాలి

## మండల అధ్యక్షులు వీరప్పనేని అప్పారావు



**బోనకల్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** బోనకల్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు వీరప్పనేని అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ టీపీ నాయక్, ఒబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళూరు సురేష్‌లు హాజరైయ్యారు. సంస్థాగతంగా బూతు కమిటీలు పూర్తి చేసుకొని పన్న ప్రముఖులని వేసి మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎప్పుడు ఎలక్షన్ వచ్చిన ఎన్నికలు ఎదుర్కోవడానికి భారతీయ జనత పార్టీ అన్ని వేళ సిద్ధంగా ఉండలని పార్టీ కార్యకర్తలకు వివిధ మోర్చా నాయకులకు బూత్ స్థాయి కమిటీలకు దిశ నిర్దేశం చేశారు. అదే విధంగా మండల పార్టీ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అంశాలు..... దళిత బంధు ప్రతి దళితుడికి అందేలా పోరాడాలని, రైతులకు ఇబ్బందిగా మారిన ధరణి సమస్యతో పటు రైతు రుణమాపీ, నిరుద్యోగ భృతి, అర్హులకు కొత్త రేషన్ కార్డు, మండలంలోని ప్రతి గ్రామం నుంచి అంతర్గత రోడ్ల నిర్మాణం, పేదవాళ్ళకు పక్కా గృహ నిర్మాణం రూ. 5లక్షల మంజూరు విషయం, గిరిజన బంధు, వారికి 10శాతం రిజర్వేషన్, పలు రకాల ప్రజా సమస్యలపై పోరాడాలని ఈ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మండల యువమోర్చా అధ్యక్షులు కాలసాని పరశురాం, ఓబీసీ మండల అధ్యక్షులు మరీదు పరపురాముడు, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు వజ్రాల మల్లాచారి, మండల నాయకులు మరీదు నాగేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, ఆళ్ళపాడు గ్రామ నాయకులు తెల్లబోయిన కొండలరావు, మరీదు భాస్కర్, వివిధ మోర్చాల మండల నాయకులు బూతు స్థాయి కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు ఉత్సవం



**మధిర, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** స్థానిక లడక్ బజార్ అయ్యప్ప నగర్‌లో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామికి బుధవారం ఆరట్టు ఉత్సవం (నదీస్నానం) బుధవారం ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు స్వామివారి నదిస్నానంతో ముగిశాయి. వైరా నది వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నదీస్నానం ఆచరించారు. స్వామి వారితో పాటు అయ్యప్ప



మాలదారులు భక్తులు నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు, మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో స్వామివారికి పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి మహిళలకు పసుపు, కుంకుమలను అందజేశారు. గత వారం రోజులుగా అయ్యప్పస్వామి ఆలయంలో చేస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆరట్టు ఉత్సవంతో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సుమారు 10వేల మందికి పైగా బక్తులకు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పబ్బతి వెంకటరవికుమార్ వారి సోదరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిచెట్టి రంగారావు, గురుస్వాములు బత్తుల శ్రీనివాసరావు, అచ్చారావు, వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, చెరుపల్లి శ్రీధర్, పాసికంటి గాంధీ, నాగభూషణం, పుల్లారావు, మేడ వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోక జయకర్, అరిగె శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు సమాజాభివృద్ధికి తానా చేయూత

## మండలంలో పర్యటించిన తానా బృందం





**మధిర, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల అవసరాలను సమాజాభివృద్ధికి అవసరమైన చేయూతను అందించేందుకు తానా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, తాళ్ళూరి జయశేఖర్ శృంగవరపు నిరంజన్, సామినేని రవి, నాయన పాటి విశ్వనాథ్, వేమూరి సతీష్ బుధవారం తెలిపారు. తానా బృందం సభ్యులు మధిర మండలంలో పర్యటించారు. తొలుత మధిరలో 10వార్డు కౌన్సిలర్ మల్లాది వాసును కలిసిన వీరు వాసు నిర్వహిస్తున్న సామాజిక సేవ బాధ్యతల పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. అనంతరం మాటూరుపేట గ్రామంలో న్యాయవాది నెల్లూరు రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తానా చైతన్య స్రవంతి సభ నిర్వహించారు. ఈ సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.... తానా ఆధ్వర్యంలో స్థానిక పెద్దల ద్వారా ప్రజా అవసరాలను గుర్తించి వారికి సేవలందించడం జరుగుతుందని తెలిపారు. మాతృదేశానికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ ట్రస్ట్ పనిచేస్తుందని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో 500సైకిళ్ళు పంపిణీ చేయాలనే లక్ష్యంతో భాగంగా బుధవారం మాటూరుపేట గ్రామంలో విద్యార్థులకు 36సైకిల్ 4ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏరానపటు చేసుకొని ప్రణాళికాబద్ధంగా లక్ష్య సాదనకు కృషి చేయాలన్నారు. లక్ష్యంపై గురిపెట్టి లక్ష్యాన్ని సాధించి గూగుల్ గుర్తించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. ల్యాప్‌టాప్‌లు అందజేశారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్యాష్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామినేని నాగేశ్వరరావు, కిలారు ముద్దుకృష్ణ, డా॥ వాసిరెడ్డి, రామనాథం, మల్లాది వాసు అన్నె మోహన్‌రావు దనిశెట్టి శ్రీనివాసరావు, చిలువేరు బుచ్చి, రామయ్య, యాదల నర్సింహారావు, ఉపాధ్యాయులు కృష్ణమాచార్యులు, ఇబ్రహీం, బండి నాగేశ్వరరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామ పెద్దలు




## పెద్దబీరవల్లిలో చిన్నారి బాలతో యేసు గృహ దర్శనం



**బోనకల్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో వేడుకలను జరిపారు. ఒబ్బవరం విచారణ దైవ సేవకుడు రెవరెండ్ డా॥ రూబేను చిన్నారి బాలయేసు, క్రిస్టమస్ తాతయ్యతో సంస్థ సభ్యుల యొక్క కుటుంబాలకు వెళ్ళి గృహ దర్శనం చేస్తూ చిన్నారి బాలయేసుకి రజై అంటూ ప్రార్ధన చేసి వాక్యం ప్రసంగించారు. ఏస్సుక్రీసునత ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందని ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జయరాజు, గురుస్వామి, పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్ధారణపై సర్వే



**ఎర్రుపాలెం, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** బనిగండ్లపాడు గ్రామంలో జరుగుతున్న కుష్టువ్యాధి మచ్చల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 నుంచి 22వ తేదీ వరకు ఉద్యమంలా జరుగుతున్న రాష్ట్రస్థాయి సర్వే కార్యక్రమాన్ని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డా॥ సుధాకర్ బుధవారం పరిశీలించారు. కుష్టు రహిత సమాజానికి మనమంతా కృషి చేయాలని కుష్టువ్యాధి మైకో బ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వలన వచ్చే అతి సామాన్య వ్యాధి, ఈ వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలకు సోకుతుంది. వ్యాధి నెమ్మదిగా పెరిగిబయటపడటానికి 3సంవత్సరాల సమయం పడుతుంది. కుష్టువ్యాధి ఎవరికైనా రావచ్చు. వయస్సు, లింగబేధం లేదు. ఈ వ్యాధి చర్మం పై స్పర్శలేని ఎరుపు లేదా రాగి రందు మొద్దుబారిని మచ్చలు కలిగి ఉంటే దానిని కుష్టువ్యాధిగా అనుమానించి సర్వేకు వచ్చి ఆరోగ్య సిబ్బందికి తెలపాలని ఒకవేళ వ్యాధజ నిర్ధారణ అయితే ప్రారంభ దశలో గుర్తించి (ఎండీటీ) బహుళ ఔషధ చికిత్స ద్వారా 6 నుంచి 12నెలలో పూర్తిగా నయమౌతుందని మండల ప్రజలంతా మీ గృహాలకు సర్వేకు వచ్చిన వైద్య సిబ్బందికి సహకరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో భద్రునాయక్, హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, ఏఎన్ఎంయ రత్నమ్మ, ఆశా కార్యకర్తలు సుధ, ధనలక్ష్మీ, సుజాత, వెంకటనర్సమ్మ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి అవసరం

**మధిర,డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉన్నదని ఎంపీపీ మెండెం లలిత అన్నారు. బుధవారం మధిర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు శాఖల అదికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వారి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులను వివరణ అడిగి తెలుసుకున్నారు. సాదాసీదాగా సాగిన ఈ సమావేశంలో మండలంలోని మాటూరుపేట దెందుకూరు పీహెచ్సీలలో వైద్యులుగా పనిచేస్తున్న వెంకటేష్, శశిధర్‌లు బదిలీ కావడంతో వారి సేవలను గుర్తిస్తూ సమావేశం అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ రాంబాబు, ఎంఈవో వై ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మురుగునీరంతా రోడ్డుపై ప్రవహిస్తోందని, దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, మురికి కాలువలు లేకపోవడం వల్లనే ఇబ్బందులు తలెత్తుతున్నాయని కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. మున్సిపాలిటీ, పంచాయతీ సరిహద్దులో రోజు వందల సంఖ్యలో వాహనాలు ప్రజలు తిరుగుతు ఉంటారని, మురుగునీరంతా రోడ్లపైకి చేరడంతో వాహనాలు వచ్చిపోయే సమయంలో నిరు రోడ్డంతా వ్యాపించి స్థానికులకు అసౌకర్యంగా మారిందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టాలని కోరారు



## ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవం

**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**



73వ సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ సైనికుల సమక్షంలో జిల్లా అధ్యక్షుడు అల్లురయ్య, సెక్రటరీ నాగేశ్వరరావులు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, ఇతర రెవెన్యూ సిబ్బందికి స్టిక్కర్లను అతికించి విరాళాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో దాంగే, ఉపేందర్‌రావు, సైనిక సంక్షేమాధికారి శ్రీరాములు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యాలు : కొత్వాల

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**



క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యాలు పెంపొందుతాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. టీఆర్ఎస్ నాయకులు బొదిల హరి గత సంవత్సరం మరణించారని, ఆయన పేరు మీద స్నేహితులు బొందిలహరి క్రికెట్ మెమోరియల్ ఏర్పాటు చేసి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారని, సీజన్ 2 క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం నిర్వహించిన పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఫరీద్, తంబళ్ల నాగసత్యం, రెడ్డిమళ్ల మణికంఠ, సంతోష్, న్యాయవాది అంబేద్కర్, కందుకూరి రాము, ఆర్కె త్రివేద్‌లు పాల్గొన్నారు.

## మైనార్టీ ఉపకార వేతనాలు రద్దు పట్ల పార్లమెంట్‌లో చర్చించాలి

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**



కేంద్ర మైనార్టీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2006 నుంచి అమలవుతున్న ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలను 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు రద్దు చేయడం పట్ల ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులను కోరారు. ప్రధానమంత్రి నూతన 15 సూత్రాల పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా పేద మైనార్టీ విద్యార్థులకు ప్రతీ ఏటా 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కూడా లక్షలాది మంది విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్నారన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో సీఈఆర్ క్లబ్ సభ్యులకు బహుమతులు పంపిణీ

**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్ హెచ్‌వోడీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీఈఆర్ క్లబ్ సభ్యులకు గిఫ్టులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అందించారు. ఎల్‌ఈవో శంకర్‌రావు, వర్క్‌షాప్ ఇంజనీర్‌లు బోడ శంకర్, అనీల్, సీఈఆర్ క్లబ్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ లక్కి చంద్రశేఖర్, ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, సకినల సమ్మయ్య, జంగం రాజు, టీఆర్ఎస్ రాజులు పాల్గొని గిఫ్టులను అందించారు., సీఈఆర్ క్లబ్‌లో ఉద్యోగులు ఆహ్లాదంగా ఆడుకోవడానికి, వివాహాలు, శుభకార్యాలు చేసుకునేలా సీఈఆర్ క్లబ్‌లో కొన్ని మార్పులు చేయమని అడగటం జరిగిందని, యాజమాన్యం స్పందించి త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో అల్లి విల్సన్, వై.రవి, ఈశ్వరరావు, రూపట్ కుమార్, కేవీ రెడ్డి, ఐమన్స్, సముద్రాల శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, సామ్యూల్ సుధాకర్, శ్రీకాంత్ శర్మ, బాబుదీన్, పద్మావతిలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కళాఉత్సవంలో ద్వితీయ బహుమతి

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:** హైదరాబాద్ వేదికగా సమగ్ర శిక్ష పాఠశాల విద్యాశాఖ తెలంగాణ కళా ఉత్సవం 2022-23 డిసెంబర్ 6,7 తేదీల్లో మాదాపూర్ సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ క్యాంపస్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీల్లో త్రివేణి విద్యార్థిని హాసిని తన నృత్య కళ ప్రదర్శనతో ప్రతిభ చాటి ద్వితీయ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఈవో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు అభినందించారు.



# ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

### లచ్చగూడెం ఏఈవో తేజ

**చింతకాని ప్రభాతవార్త :** పీఎం కిసాన్ పథకానికి సంబంధించి ఇంతవరకూ ఈకేవైసీ చేయించుకోని రైతులు తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని లచ్చగూడెం ఏఈవో తేజ అన్నారు. బుధవారం మండల పరిధిలో నేరడ గ్రామంలో ఈకేవైసీపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించక పోవడం వల్ల చాలా మందికి పీఎం కిసాన్ పథకం నగదు అకౌంట్లో జమ కావడం లేదని అన్నారు. రైతులు ఎవరికైన పీఎం కిసాన్ పథకం నగదు పడని వారు, నగదు పడినా ఇంత వరకూ ఈకేవైసీ చేయించుకోని వారు దగ్గర్లో ఉన్న నెట్ సెంటర్‌కు వెళ్ళి ఈకేవైసీ చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నాగయ్య, నామవరపు సంతోష్, రైతులు కొల్లి గోపాల రావు, వంకాయలపాటి రామయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్, ఎస్పీలతో ప్రభుత్వ విప్ ప్రత్యేక భేటి

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>

జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌లతో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బుధవారం ప్రత్యేకంగా భేటి అయ్యారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌తో, ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీలను కలిసి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్న కలెక్టరేట్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాలు ఉంటాయని, త్వరలో సేఈఎం పర్యటన నేపద్యంలో విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని, వీలైనంత త్వరగా ఏర్పాట్లు పూర్తి



చేయాలని అన్నారు. వీఐపీ వాహనాల పార్కింగ్ ప్రజల వాహనాల పార్కింగ్ తీసుకోవాల్సిన అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.




## ధర్మశాస్తా ఆలయంలో మండల పూజలు

<u>*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



18 మెట్లతో వెలిసి అపర శబరిమలగా పేరుగాంచిన కొత్తగూడెం రైటర్‌బస్తీలోని శ్రీ ధర్మశాస్తా ఆలయంలో మండల పూజా సందర్భంగా గురువారం నరుంచి అయ్యప్పస్వామికి మహాభిషేకం, మాలికాపు రుత్తమ్మకు కుంకుమార్చన, అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం, అన్నారభిషేకం తదితర పూజలు జరుగుతాయని ఆలయ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి స్వామి తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అధికార పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

<u>*కొత్తగూడెం మున్సిపాలిటీ, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



పట్టణంలోని రైతుబజార్ వద్ద శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట ఈ నెల 10,11, 12, 13 తేదీల్లో ముహుర్తం నిర్వహించగా యాగశాల కోసం ఏర్పాట్లు చేస్తుండగా కొంత మంది అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకలు తలారి అశోక్ ఆరోపించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పోచమ్మ ఆలయంలో 60 సంవత్సరాల నుంచి మా పూర్వీకులు తదనంతరం మేము ఆలయ ఖర్చులు అన్ని భరిస్తూ పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాత ఆలయం శిధిలావస్థకు చేరడంతో కొత్తగా ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టకు ముముర్తుం తేదీ నిర్ణయించగా కొంత మంది నాయకులు అడ్డుకుంటున్నారని, ఇలానే అడ్డుకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

## సీఈఆర్ క్లబ్‌లో గిఫ్టులు పంపిణీ

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>

సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో సమకూర్చిన బహుమతులను బుధవారం సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు, సీఈఆర్ క్లబ్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, సెక్రటరీ లిక్కి చంద్రశేఖర్‌ల చేతుల మీదుగా అందించారు. పిట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం, కుమార్, రాజయ్య, రామ సుబ్బారావులు పాల్గొన్నారు.



## క్రీడాకారిణికి రూ.10 వేలు అందజేసిన యెర్రా కామేష్

<u>*పాల్వంచ, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



షూటింగ్‌బాల్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన మండల పరిధిలోని కిన్నెరసానిలో నివాసం ఉండే మోకాళ్ల పూజితను పట్టణంలోని స్వేరోస్ జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సన్మానించారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో ఆదిలాబాద్‌లో జరిగే జాతీయ స్థాయిషూటింగ్‌బాల్ క్రీడా పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టులో పాల్వంచకు చెందిన పూజిత ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు9. ఈ సందర్భంగా ఆమెకు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి హరిబాబు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని వీరయ్య, సాయి, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, రంజిత్, నాగేందర్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్ష ఎంతో పవిత్రమైంది : కొత్వాల

<u>*పాల్వంచ టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>

41 రోజులు నియమ నిష్టలతో, కఠోర నియమాలతో దీక్షాపరులు చేసే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని నాగారంలో వేణుగోపాలస్వామి ఆలయంలో సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, చెన్నారావు గురుస్వామి, నాగారం వైస్ చైర్మన్ తోకల లింగయ్య, ఉపేందర్ సంపత్, వెంకన్నలతో పాటు 40 మందిస్వాముల ఇరుముడి కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. రెడ్డిమళ్ల స్వామి, మల్లెల నాగేందర్, సర్పంచ్ బానోత్ రాజ్యా, కాటారపు లక్ష్మీనారాయణ, కందుకూరి రాము, గంగుల త్రిదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య తరగతుల నిర్వహణ కోసం మృతదేహాల అవసరం

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>

జిల్లాలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు మానవ అంతర్నిర్మాణ శాస్త్రం అధ్యయనం కోసం , పరీక్షల నిర్వహణ కోసం మానవ మృతదేహాల అవసరం ఉంటుందని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణ్‌రావు తెలిపారు. వైద్య విద్యార్థుల అధ్యయనం కోసం మృతదేహాలను వైద్య కళాశాలకు ఆసక్తిగల కుటుంబ సభ్యులు అందజేయాలని, కళాశాలకు మృతదేహాలను ఇవ్వాలనుకుంటే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో కానీ, ప్రభుత్వ వైద్యశాలను కానీ 24 గంటల్లో సంప్రదించి అందించాలని ఆయన సూచించారు.

## ఎంపీ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



రాజ్యసభ సభ్యుడు ఎంపీ జోగినిపల్లి సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లోభాగంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మొక్కలు నాటారు. జిల్లా కేంద్రంలోని రైటర్‌బస్తీలో ఉన్న టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మొక్కలు నాటారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషమని, పర్యావరణ ఫరిరక్షణకు ఒక నిజమైన ఛాలెంజ్ ఎందుకంటే ఆక్సీజన్ కేంద్రాలు నెలకొల్పే పరిస్థితి మనకు వచ్చిందంటే మనం మొక్కలు నాటడం పెంచడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

## కొండా లక్ష్మణ్ మృతికి సంతాపం

<u>*కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>



అనారోగ్యంతో మృతి చెందిన సింగరేణి ఉద్యోగి కొండా లక్ష్మణ్ మృతదేహాన్ని రామవరంలోని ఆయన నివాసంలో పూలమాలలతో నివాళులర్పించారు. టీబీజీకేఎస్ నాయకులు ఎండీ రజాక్, కూసన వీరభద్రం, బోయపాటి నాగేశ్వరరావు, కొమ్ము సాంబయ్య, మోహన్, కృష్ణ, నరేష్‌లు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సంతాపం తెలిపిన వారిలో గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, చిలక రాజయ్య, నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ నుంచి రమణయ్య, సీఐటీయూ నుంచి విజయగిరి శ్రీనివాస్, కార్మికులు, అధికారులు, పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జిల్లా సీపీఐ నాయకుల అరెస్టు

<u>*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:*</u>

గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం చేపట్టిన ఛలో హైదారబాద్, రాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. రాజ్‌భవన్ ముట్టడి చేసేందుకు జిల్లా నుంచి వెళ్లిన 150 మంది సీపీఐ నాయకులు, కార్యకర్తలను హైదరాబాద్‌లోని ఏడు పోలీస్ స్టేషన్లలో అరెస్టు చేసి తరలించారు. ఖైరతాబాద్ జంక్షన్, రాష్ట్ర పార్టీ కార్యాలయం మఖ్దుం భవన్, రైల్వే స్టేషన్, బస్టేషన్ల వద్ద పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. జిల్లా నుంచి తరలి వెళ్లిన వారిలో సాబీర్‌పాషా, పూర్ణచందర్‌రావు, పద్మజ, రత్న కుమారి, అక్కి నర్సింహారావు, ఉడుత ఐలయ్య, ఉప్పుశెట్టి రాహుల్, వేల్పుల మల్లికార్జున్‌రావు, నాగుల్‌మీరా, భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు

**-దివ్యాంగులకు క్రీడా పోటీలు, బహుమతులు ప్రధానం**

**-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్**





మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7: అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనుషులకు తీసిపోనివిధంగా విధి రాత వలన అంగవైకల్యంతో పుట్టిన దిదివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో అంగవైకల్యాన్ని జయిస్తూ అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యరకమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు దివ్యాంగులకు చేయూత ఇవ్వాలని, అన్ని రకాలుగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు



బహుమతులు అందజేశారు. అనంతరం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.సునిత మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని అన్ని రకాలుగా దివ్యాంగులను ఆదుకోవాలని అన్నారు. తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్ క్లబ్ కార్యదర్శి అనిత, సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, సేవా సెక్రటరీ షాకిరాబేగం, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు డి.వీరభద్రయ్య సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీల్లో వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టాలి

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:



జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలన్నింటిలో వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వ్యాపారస్తులతో సమావేశం నిర్వహజంచారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలు , ఉప మార్కెట్ కమిటీలలో రైతులు తాము పండించిన పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగే విధంగా జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఉన్న ట్రేడర్లు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఆలీం, డీఏవో అభిమన్యుడు, జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల కార్యదర్శులు, ప్రైవేట్ ట్రేడర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 10న ఉమ్మడి జిల్లా హాకీ జట్ల ఎంపికలు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:

ఈ నెల 10వ తేదీన జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉమ్మడి హాకీ జట్ల ఎంపికలు జరుగుతాయని జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్ అన్నారు. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సబ్ జూనియర్ బాలికలు, సీనియర్ పురుషుల జట్ల ఎంపికలు ఆదివారం శ్రీరామచంద్ర ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో జరగనున్నాయన్నారు. సబ్ జూనియర్ బాలికల ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారినులు 1.1.2006 తర్వాత జన్మించిన వారే ఉండాలని, హాకీ ఇండియా పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకన్న వారికి మాత్రమే జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని కార్యదర్శి భట్టు ప్రేంకుమార్ తెలిపారు. ఈ నెల 24 నుంచి 26 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే పోటీలకు ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ కోచ్ ఎస్‌కే ఇమాంను 9581111776 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

పాల్వంచ, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:

డాక్టర్ శ్యామలా గోపాలన్ పుట్టినరోజు సందర్భంగా శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేశారు. మండలంలోని సోములగూడెంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. 700 మందికి ఉచిత మందులు పంపిణీ చేశారు. పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కేక్ కటింగ్ చేసి 250 మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. సుమారు 30 మంది వికలాంగులకు నిత్యావసరాలు ఇచ్చారు. రక్తదాన శిబిరం నిర్వహించి 70 మందికి రక్తదానం చేశారు. ఆటో డ్రైవర్లకు జీవిత భీమా సుమారు 600 మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు బీమా చేయించి ఖాకీ చొక్కాలు అందించారు. ఈ కార్యక్రమంలో జానకీరెడ్డి, ఊకంటి గోపాలరావు, చారుగుండ్ల రమేష్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, మున్సిపల్ లక్ష్మణ్‌రావు, కాలేజీ ప్రిన్సిపాల్ సంపత్, సిబ్బంది సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలి: కలెక్టర్

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:





డీఎంఎఫ్‌టీ, సీడీసీ, ఎస్‌సీఏ, సీఎస్ఆర్, సీబీఎఫ్, ఎస్‌డీఎఫ్, సీడబ్ల్యూఎఫ్ నిధులతో చేపట్టిన పనులను జనవరి 15వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, పరిశ్రమల అధికారులతో పనుల ప్రగతిపై ఆయన సమీక్షించారు. అటవీ అనుమతులు వల్ల ఆగిన పనులపై నివేదికలు అందజేయాలని, పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన నిధులు మంజూరు చేసినప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. సీడీసీ నిధులు గురించి ప్రస్తావిస్తూ 2014-15 నుంచి 2018-19 వరకు చేపట్టిన పనుల్లో చాలా వరకు పూర్తి చేశామని, మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. పెండింగ్ పనులు పూర్తి చేయడంలో ఇంజనీరింగ్ అధికారుల కృషిని అభినందించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో మదుసూదన్ రాజు, సీపీవో శ్రీనివాసరావు, రోడ్లు భవనాల ఈఈ భీమ్లా, పీఆర్ ఈఈలు సుధాకర్, మంగ్యా, గిరిజన ఇంజనీరింగ్ విభాగం ఈఈ తానాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 34వ,రోజు స్వామివారి పడిపూజాను బుధవారం ఘనంగా నిర్వహించారు.పీఠం గురుస్వాములు తంగెళ్ళపల్లి తిరుపతయ్య స్వామి, కన్నమాల వెంకటేశ్వర్లుస్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి సారథ్యంలో పడిపూజా కార్యక్రమంను వైభవంగా బానోత్ రమేష్ వారి సతీమణీ లతాశ్రీ నిర్వహించారు దుంపటి ఉపేందర్ స్వామి, నవీన్ స్వామి, గొట్టం మురళిస్వామి, తాత నరేష్‌స్వామి, రవిస్వామి, నిఖిల్‌స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# జర్నలిస్టులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**జర్నలిస్టులతో విడదీయరానిబంధం**

**సమస్యల పరిష్కారానికి కృషి**

**టీయుడబ్ల్యుజె (టీజేఎఫ్) నగర**

**మహాసభలో ఎమ్మెల్సీ తాతా మధు**

**అట్టహాసంగా మూడు కమిటీల ఎన్నిక**



ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 7, ప్రభాతవార్త :

జర్నలిస్టులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని, జర్నలిస్టులతో కేసీఆర్‌కు విడదీయరాని బంధం ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు బుధవారం పేర్కొన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వరికంగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం నగర మహాసభ చిర్రా రవి అధ్యక్షతన టీఎన్జీవోస్ భవనంలో అట్టహాసంగా జరిగింది. ఈ సభలో ఎమ్మెల్సీ తాతా మధు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టులు గత ప్రభుత్వంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు వర్తింపజేసి, రూ. 100కోట్ల నిధులను కేటాయించారని తెలిపారు. కరోనా భారిన పడిన జర్నలిస్ట్ బాధితులకు అండగా నిలిచారని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిసూనత వస్తున్నారన్నారు. ప్రదానంగా ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు అక్రిడేటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వంటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ విషయాలను రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్ళి త్వరలోనే జర్నలిస్టులు మంచి శుభవార్త వింటారని, ఆ విధంగా జర్నలిస్టులకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్బంగా సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తున్నారని, కానీ వారి జీవన స్థితిగతులు పరిశీలిస్తే బాధాకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం కేంద్రంగా జర్నలిస్టులు చేపట్టిన ఈ సభ స్ఫూర్తిదాయకంగా ఉందని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని, అందుకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మరో అతిథి ఆర్‌జేసీ విద్యాసంస్థల అధినేత ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ.... జర్నలిస్టులు ఈ సమాజానికి మూలస్థంభంగా ఉన్నారని, అటువంటి జర్నలిస్టుల కుటుంబ నేపథ్యం ధయానీయంగా ఉందని, అయినా కూడా ప్రజా సమస్యల పట్ల వారు స్పందించే తీరు అభినందనీయమని అన్నారు. ప్రధాన సమస్యలు ఇండ్ల స్థలాలు, దళిత జర్నలిస్టులకు దళిత బంధు వంటి విషయంలో జిల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి తన వంతు సహాయం అందిస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు అల్లం నారాయణ సారధ్యంలో బలమైన శక్తిగా ఉందని, జర్నలిస్టుల పక్షాన నిలబడి పోరాడేది, సంక్షేమాభివృద్ధికి పాటుపడేది ఏకైక యూనియన్ తమ సంఘమేనని తెలిపారు. జర్నలిస్టు మిత్రులు ఇదే స్ఫూర్తిని, ఇదే వరవడిని కొనసాగించాలని ఈ నెల 18న ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగర మహాసభలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ, నగర నూతన కమిటీ అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా గుద్దేటి రమేష్‌బాబు, షేక్ జానీపాషా, కోశాధికారిగా కొరకొప్పుల రాంబాబు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరవు, కోశాధికారిగా సరస్వతీభట్ల శ్రీధర్‌శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా యలమందల జగదీష్, కరీష, అశోక్, కోశాధికారిగా మందుల ఉపేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నేతలు సయ్యద్, ఇస్మాయిల్, వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రశాంత్‌రెడ్డి, రజినీకాంత్, రామిశెట్టి విజేత, సంతోష్, ఉపేందర్, మందటి వెంకటరమణ, పిన్నెల్లి శ్రీనివాస్, రాజు, నాగరాజు, కెవి ఈశ్వరి, భాస్కర్, నాగయ్య, రాజేంద్రప్రసాద్, జక్కుల వెంకటరమణ, సంతోష్, సాయి, సీనియర్ జర్నలిస్టులు ప్రశీన్, శనగపాటి మురళీకృష్ణ, ఎడమ సమ్మిరెడ్డి, టీఎన్జీవోస్ నేతలు సాగర్, నందగిరి శ్రీనివాస్, టీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, డా॥ కెవి కృష్ణారావు, జర్నలిస్టు లేతలు టీఎస్ చక్రవర్తి, తిరుపతిరావు, కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, గోపి, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## రేపు ఆర్‌జేసీ కళాశాలలో జాబ్ మేళా

ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 7, ప్రభాతవార్త :

ది టైమ్స్ ప్రో వారి సహకారంతో ఐసీఐసీఐ బ్యాంకులో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేందుకు శుక్రవారం ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల అర్‌జేసీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, ప్రిన్సిపాల్ ఎం శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాల ద్వారా నెలకు రూ. 20,000లపైన జీతభత్యాలు అందుకొనే సువర్ణ అవకాశంను సొంతం చేసుకోవచ్చున్నారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ/బిటెక్‌లో 50శాతం మార్పులు కలిగిఉండి 1996-2003 మధ్య జన్మించి 26సంవత్సరాలు లోపు వయస్సు కలిగి ఉండాలని వారు తెలిపారు. ఈ ఇంటర్వ్యూ కార్యక్రమం ఈ నెల 9న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30గంటల వరకు జరుగుతుందని వారు వెల్లడించారు. అర్హులైన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు. పూర్తి వివరాలకు 7893922966 అనే నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ఇరుముళ్ళ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన సాయిబాబా భక్తులు 41 రోజులు దీక్ష చేసి దత్తాత్రేయ ఆలయం దర్శనానికి వెళ్తున్న సందర్భంగా భద్రాచలం సాయిబాబా గుడిలో బుధవారం ఇరుముళ్ళ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన పలువురు సాయిబాబా భక్తులు పిలకా నరేంద్ర ఇరుముళ్ల కార్యక్రమాన్ని నిర్వహించుకుని, పిట్టాపురంలో దత్తాత్రేయ ఆలయానికి దత్తజయంతి మాల విరమణ చేయు సందర్భంగా గురుస్వామి భక్తులకు ఆశీర్వాదం అందించారు.

## గురుకులంలో సాయుధ దళాల పతాక దినోత్సవం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (యువకులు)లో భారత సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా ముగ్గురు ఆర్మీ ఎక్స్‌సర్వీస్‌మెన్ హనరరీ సబేదార్ మేజర్ బండారు వెంకన్న, హనల్‌ధార్ బి.రమేష్, హనల్‌దార్ ఆర్కే బెన్వర్ కళాశాలలో విద్యార్థులకు సైనిక రంగం పట్ల అవగాహన కల్పించారు. దేశ సరిహద్దుల్లో జవాన్లుగా పనిచేసిన వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జి.స్వప్నకుమారి, ఏవో సీ.హెచ్.ప్రమీల, ఎన్.సీ.సీ కేర్ టేకర్ ఎన్.అనూష, పిఐకే శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల బృందం ఆర్మీ రిటైర్డ్ జవాన్లను సన్మానించారు.



## ప్రభుత్వ పాఠశాలలపైనే ప్రత్యేక దృష్టి

**-మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్‌కు**

**మౌళిక వసతులు ఏర్పాటు చేస్తా**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7:

ప్రభుత్వ పాఠశాలలపైనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్ని రకాలుగా పాఠశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఆయన మంగళవారం రాత్రి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అవసరమైన మౌళిక వసతుల కల్పన, పాఠశాల బలోపేతం వంటి అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఊరు-మన బడి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలను మరింతగా బలోపేతం చేస్తూ అన్ని ఆధునీక హంగులతో తీర్చి దిద్దుతుందన్నారు. మణుగూరు కో-ఎడ్యూకేషన్ హైస్కూల్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. తొలుత ఉపాధ్యాయులు పలు రకాల వసతులు కల్పించాలని కోరుతూ ప్రభుత్వ విప్ రేగాకు వినతి అందజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పటేల్ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న పాత్రికేయులు వినోద్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



వృద్ధురాలికి అత్యవసరంగా రక్తం అవసరం అవడంతో నేనున్నానంటూ బూర్గంపహాడ్ మండలానికి చెందిన 99 టీవీ పాత్రికేయులు వినోద్‌నాయక్ జాబిల్లి వైద్యశాలకు చేరుకొని వృద్ధురాలుకు రక్తం దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికి 12 సార్లు రక్తదానం చేశానని ఆపదలో ఉన్న రోగులకు రక్తం అందించడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. కాగా వినోద్‌నాయక్‌ని వృద్ధురాలి కుటుంబ సభ్యులతోపాటు పలువురు అభినందించారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి మహోత్సవం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి సందర్భంగా బుధవారం పంచామృత అభిషేకం, చందన అభిషేకం ఘనంగా నిర్వహించారు. భక్తులు, సాయిబాబా మాలధారులు అభిషేకంలో పాల్గొన్నారు. జై గురుదేవ దత్తనామంతో అభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ఊయల సేవ, తీర్థప్రసాద వినియోగం, సాయంత్రం పల్లకి సేవ దత్తాత్రేయ స్వామికి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# ముస్సిపాలిటీలో చెత్తఆటోలను అమ్ముకున్న పట్టించుకోరా

**-ప్రజల సొమ్ము ఇలా దుర్వినియోగం కావల్సిందేనా**

**-పోతేపోనిలే ప్రజల డబ్బేగా అనుకుంటున్నారా**

*మణుగూరు రూరల్,డిసెంబర్ 07 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో రెండు చెత్త సేకరించే ఆటోలు మాయం అయ్యాయని పత్రికలో కథనం వచ్చిన సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని, మున్సిపల్ అధికారులు పన్నుల రూపంలో ప్రజల సొమ్ములను ముక్కు పిండి వసూలు చేసి అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ప్రజల డబ్బులతో కొనుగోలు చేసిన చెత్త ఆటోలను ఇష్టారాజ్యంగా అమ్ముకునే హక్కు వీరికి ఎవరిచ్చారని ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విప్,నియోజకవర్గ ఎమ్మెల్యే రేగాకాంతారావు నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతూ..మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని ఏరియాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. కానీ మణుగూరు మున్సిపల్ సిబ్బంది,అధికారులు మాత్రం అందినకాడికి దోచుకుంటున్నారు. ఆరెండు చెత్త సేకరించే ఆటోలే కాకుండా మున్సిపాలిటీకి చెందిన మరో చెత్త సేకరించే టాటా ఏసి ట్రాలీ వాహనం సురక్షాబస్‌స్టాండ్ ప్రాంతంలోని ఓ మెకానిక్ షెడ్డులో సంవత్సరం నుండి ఉండగా అందులోని ఇంజన్,టైర్లను సైతం మున్సిపాలిటీ సిబ్బంది అమ్ముకున్నట్లు సమాచారం. అదేవిధంగా మున్సిపాలిటీ కార్యాలయంలో నేటికి అనేక వాహనాలు మైనర్ మరమ్మత్తులకు నోచుకోక వర్షానికి తడుస్తూ..ఎండకు ఎండుతూ అధికారుల కళ్లముందే పాడవుతున్నాయి. అందులోని భాగాలు అదృశ్యం అవుతున్నాయి. మాయమైన ఆ రెండు బజాజ్ చెత్త సేకరణ ఆటోలు అశ్వాపురంలోని ఓ పాత ఇనుము కొట్టుకు తరలించినట్లు సమాచారం. ఉన్నతాధికారులు, నూతనంగా భాధ్యతలు చేపట్టిన కమీషనర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు,స్థానికులు కోరుతున్నారు.

## పభుత్వ విప్ రేగాను కలిసిన క్షత్రీయ సేవా సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఏరియా ఇల్లందు గెస్టహౌజ్ నందు క్షత్రీయ సేవా సంఘం నాయకులు బుధవారం కలిశారు. ప్రత్యేక సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగాను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక మండలాల క్షత్రీయ సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**-మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7:*



ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యధిక ప్రాధాన్యత ఉందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. మణుగూరు రెవెన్యూ శాఖ, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఫాం 6 ద్వారా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, శ్రీనివాస్‌రావు, అద్యాపకులు అనిల్‌కుమార్, మహ్మద్‌కరీమ్, డాక్టర్ రమేష్‌బాబు, రామతిరుపతి, భాస్కర్‌రావు, సాంబమూర్తి, అశోక్, నాగిరెడ్డి, జబ్బార్, శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ పాల్గొన్నారు.

## వృద్దులకు అల్పాహారం, పండు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7:*

మణుగూరు మండల కేంద్రంలోని అమ్మా నాన్న వృద్దాశ్రమంలో వృద్దులకు పట్టణంలోని ఆశాపురి ఫ్యాన్సీ యాజమాని గిరీధర్ ఆధ్వర్యంలో వృద్దులకు అల్పాహారం, పండ్లు బుధవారం పంపిణీ చేశారు. వృద్దాశ్రమం నిర్వహకులు బి.ప్రసాద్, తార, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్‌కే మీరా హుస్సేన్, బీటీపీఎస్ ఏఈ రమేష్, ధర్మారావు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అనుకూలంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు

**-మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7:*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అనుకూలంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపేందుకు కృషి చేస్తానని విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి చదువుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ప్రయాణ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటానని, విద్యార్థులు పట్టుదలతో చదువుకోని మణుగూరుకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం డిపో మేనేజర్ స్వామిని విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు అనిల్‌కుమార్, మహ్మద్‌కరీం, డాక్టర్ రమేష్‌బాబు, రామతిరుపతి, భాస్కర్‌రావు, అశోక్, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ పాల్గొన్నారు.

## గర్భిణీలకు అందించే న్యూట్రిన్స్ కిట్స్ జాగ్రత్తగా భద్రపరచాలి

**-తహశీల్దార్ ఉషా శారద**

*పినపాక ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు అందించే న్యూట్రిన్స్ కిట్స్ జాగ్రత్తగా భద్రపరచాలని మండల తహశీల్దార్ ఉషాశారద ప్రభుత్వ వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మండల పరిధిలోని పినపాక, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యులతో మాట్లాడుతూ న్యూట్రిన్స్ కిట్స్‌ను జాగ్రత్తగా భద్రపరచే గదులను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలే ప్రధాన ఎజెండాగా పాదయాత్ర

**-మాజీ జడ్పీటీసీ దుర్గ, సామాజిక కార్యకర్త రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్7:*



మణుగూరు మున్సిపాలిటీలో సమస్యలే ప్రధాన ఎజెండగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మణుగూరు మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ, సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్, కుంకుడుచెట్ల గుంపు తదితర ప్రాంతాల్లో వారు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా మార్చాలని ప్రజలు కోరుతున్నారన్నారు. 100 రోజుల పని కల్పించాలంటూ ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునరెడ్డి, బండి జగదీష్, పప్పుల వరదర్శి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందుతో ఆర్థికంగా ఎదగాలి

**-ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు**

*చింతకాని, ప్రభాతవార్త, డిసెంబర్7:*

దళిత బంధుతో ఆర్థికంగా ఎదగాలని ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు అన్నారు. మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన వంకాయల రాంబాబుకు దళిత బందు పథకం ద్వారా మంజూరైన మోబైల్స్ గూడ్స ట్రావెలర్‌ను గోపాలరావు బుధవారం వెంకటేశ్వర ఆటో మొబైల్స్ షోరూం ఏఎస్ఎం శ్రీనివసరావుతో కలిసి లబ్ధిదారునికి ఆశోక్‌లేలాండ్ టీఆర్ పేపర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతెలపల్లి ప్రభాకర్, షెక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# నిండా నిర్లక్ష్యం ఎక్కడి చెత్త అక్కడే- ప్రధాన కేంద్రంలో పారిశుద్ధ్యలోపం

**- పట్టించుకునేదేవరు**

**- పాలకులా..? అధికారులా..?**

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

36 పంచాయతీలకు ప్రధాన కేంద్రం మండల కేంద్రం ఏ పంచాయతీలో ఏ లోపం జరిగినా వెంటనే స్పందించాల్సిన అధికార కేంద్రం మండల కేంద్రం. అటువంటి మండల కేంద్రంలోనే పారిశుధ్యం లోపిస్తే పట్టించుకునేదవరు పాలకులా.. పరిపాలకులా.. అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టేకులపల్లి మండల కేంద్రం బోడు సెంటర్ పంచాయతీ కేంద్రాలల్లో గత మూడు రోజులుగా ఎక్కడి చెత్త అక్కడే నిల్వలు పేరుకుపోయి ప్రజలను బాటసారులను తీవ్ర అవస్థలకు గురిచేస్తుంది. ఈ ప్రధాన రోడ్ల గుండా నిత్యం అధికారులు



తీరుగుతున్న కనీసం వారి కంటికైన ఇక్కడి సమస్యలు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన కేంద్రంలోని పారిశుధ్యం లోపించడం అధికారులకు కనిపించక పోతే మారు మూల పల్లెలో పారిశుధ్య పనుల పర్యావేక్షణ ఏమాత్రం ఉందో ఇవి అద్దం పడుతున్నాయని మండల అధికారులను టేకులపల్లి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాలకులైతే ప్రజా సమస్యల వడిలో రాజకీయ కార్యక్రమాల్లో



ఉన్న కనీస పంచాయతీ బాధ్యతలు నిర్వహించే కార్యదర్శులైనా ఇటువంటి సమస్యలై దృష్టి సారించకపోవడం విస్మయం కలిగిస్తుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తునానరు. పాలకులకు అనుసందానంగా కాకుండా పరిపాలకులైనా ఇటువంటి సమ్యలపై స్పందించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మొక్కలు నాటారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మట్లాడుతూ పార్యవరణ పరిరక్షణకు ఒక నిజమైన చాలెంజ్‌గా తీసుకొని మొక్కలు నాటాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందంటే ఆక్సీజన్ కేంద్రాలు నెలకొల్పే పరిస్థితి ఏర్పడటమే అన్నారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించి అందరూ ముందుకు రావాలన్నారు. మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు నాటాలని తెలిపారు. గ్రీన్



ఇండియా ఛాలెంజ్ బాధ్యతలు చేపట్టి ఎంపీ సంతోష్ మొక్కలకు ప్రాధాన్యతనిచ్చారని కొనియాడారు. ముందుంగా ఎంపీ సంతోష్ జన్మదినం సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, నాయకులు పాలడుగు రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఇల్లెందులో ముగిసిన రీజినల్ లెవల్ ఇగ్నైట్ ఫెస్ట్

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో నిర్వహించిన రీజినల్ లెవల్ ఇగ్నైట్ ఫెస్ట్ బుధవారం ముగిసింది. ఇల్లెందు మండలం సుదిమళ్ల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల,





కళాశాల ఆవరణలో రెండు రోజుల పాటు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సైన్స్ ఫెయిర్, ఫ్యాన్సీ డ్రెస్ యూత్ పార్లమెంట్, మోడల్ యునేటెడ్ నేషన్, గ్రూప్ డ్యాన్స్, సోలో సాంగ్స్ విభాగాలలో పోటీలు నర్వహించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ స్థాయిల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఖమ్మం రీజియన్ ఆర్‌సీ అండ్ ఏపీవో జనరల్ హెచ్.డేవిడ్‌రాజ్ ముగింపు వేడుక కార్యక్రమాల్లో పాల్గొని



విద్యార్థులలో ఉన్న వివిధ రకాల కళానైపుణ్యం, ఇతర నైపుణ్యాలు వెలికి తీయడానికి ఈ కార్యక్రమం వేదికగా మారిందని, విద్యార్థులు మరింత కృషి చేసి రాష్ట్ర స్థాయిలో కూడా తమ నైపుణ్యాలు ప్రదర్శించి గెలుపొందాలని కోరారు. విద్యతో పాటు ఇతర నైపుణ్యాలను పెంచుకొని





వివిధ రంగాలలో రాణించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుణకుమారి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయ విఘ్నేశ్వర ఆలయంలో అన్నదానం





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త :**

ఇల్లెందు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని విజయ విఘ్నేశ్వర ఆలయంలో బుధవారం అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో అయ్యప్ప స్వామికి పురోహితులు వేదాంతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో గణపతి హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆపపించిన పాటలు ఆకట్టుకున్నాయి. మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గురుస్వాములు కోటేశ్వరరావు, ఏటూజెడ్ శ్రీను, సదానందం, కొండా శ్రీనివాస్‌తో పాటు మాలధారణ భక్తులు పాల్గొన్నారు.





## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 18న జరిగే కస్తూర్బా నాట్ టీచింగ్ వర్కర్ల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సారంగపాణి బుధవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వర్కర్లతో మాట్లాడారు. తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లే ఉండడానికి ఉండరు అని చెప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జింగ్ వర్కర్లను పర్మినేంట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కస్తూర్బా వర్కర్ల సమస్యలపై భవిష్యత్తు కార్యచరణ కార్యక్రమాలు రూపొందించడం కోసం ఈ నాన్ టీచింగ్ జిల్లా మహాసభలు 18న జరుగుతాయని అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ఉపాద్యాక్షుడు గౌని నాగేశ్వరావు, జిల్లా కోశాధికారి ఎదులపురం గోపాలరావు, జిల్లా నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు, టేకులపల్లి ఏరియా కార్యదర్శి రాయండ్ల కోటిలింగం. కేజిబివి వర్కర్స్ మంగమ్మ, సునిత, సీత, జమున, ఈశ్వరమ్మ, విజయ, ఉమ, రాములమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలను పరిశీలించిన తహాశీల్ధార్



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

సులానగర్ ప్రాథమిక వైద్యాశాలల్లో న్యూట్రిషన్ కిట్లను నిల్వ చేయడానికి కావలిసిన ప్రదేశాన్ని తహాశీల్ధార్ కె.వి శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు.మండల పరిధిలో ఎంతమంది కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పొందడానికి అర్హులైన వారు ఎంత మంది ఉన్నారు బఫర్ స్టాక్ ఎంత పెట్టుకోవాలనే విషయాలను స్థానిక వైద్యాధికారి డాక్టర్ మెంతెన విధ్యాసాగర్ ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ సీతమ్మ, పోరండ్ల శ్రీనివాస్, ఫార్మసిస్ట్ మంగీలాల్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ, ఐఐఎంలలలో అడ్మీషన్ పొందిన ఉద్యోగుల పిల్లలకు ఫీజు రియంబర్స్‌మెంట్

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణిలో ఎస్‌సీడూబ్ల్యూఏ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2022-23 విద్యా సంవత్సరంలో దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో పేరొందిన ఐఐటి, ఐఐఎంలలో సింగరేణి ఉద్యోగుల పిల్లలు ఎవరైనా అడ్మీషన్ పొందితే ప్రతీ సంవత్సరం చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజును సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని ఏరియా జనలర్ మేనేజర్ ఎం.షాలేమురాజు బుధవారం తెలిపారు. ప్రతీ సంవత్సరం చెల్లించాల్సిన ట్యూషన్ ఫీజను సింగరేణి సంస్థ ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీం ద్వారా రియంబర్స్‌మెంట్ చేయాలని యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. సంబంధిత కోర్సు ప్రతి విద్యా సంవత్సరానికి చెల్లించడం జరుగుతుందని, ఈ రియంబర్స్‌మెంట్‌ను పొందేందుకు సంబంధిత అలధికారి ద్వారా దరఖాస్తు చేయడంతో పాటు ఐఐటి, ఐఐఎంలో పొందిన అడ్మీషన్ లేఖ, ట్యూషన్ ఫీజు రషీదు జతపర్చాలని జీఎం తెలిపారు.

# ఆశ్రమాలలో అస్తవ్యస్తం

**- విద్యార్థులే పనివారు - మురుగుకంపులో శానిటైజేషన్ - కుళ్లిన కూరగాయలు- పట్టించుకోని డిడి**

**- యస్‌యఫ్‌ఐ పరిశీలనలో వెల్లడి**





దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల పరిస్థితి దీనంగా ఉందని, విద్యార్థులే వంటలు చేస్తూ, కూరగాయలు కోస్తూ నేరుగా యూనిఫామ్ వేసుకొని ప్రమాదకరమైన కత్తిపీటలతో కూరగాయలు తురుముతున్నారని జిల్లా యస్‌యఫ్‌ఐ విద్యాకమిటి బుధవారం ఆరోపించింది. ఈ మేరకు విద్యార్థి కమిటీ సభ్యులు మండలంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలపట్ల స్పందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వీరభద్రం మాట్లాడారు. ఆశ్రమ వర్కర్ల నిరసనలో ఉన్న కారణంగా ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులచే వంటలు చేయిస్తున్నారని, శానిటైజేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీనిపై ఐటిడిఏ డిడి వెంటనే స్పందించాలని కోరారు. పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు చేస్తున్న కూరగాయల కటింగ్ దృశ్యం విద్యార్థి సంఘం నేతలకు తారసపడింది. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అంతేగాక వంటలు చేసేందుకు ప్రైవేట్ వర్కర్లను నియమించి చేయించాలే గానీ ఇలా విద్యార్థులతో చేయించడం సరైనది కాదన్నారు. కూరగాయలు నిల్వయున్న గదులను పరిశీలించి చూసినప్పుడు కుళ్ళిన టమాటా, పాడైన దోసకాయలు, పండిన కాకరకాయలు ఇలా అన్ని రకాలు పాడైపోయినవి కంటికి కనిపించగా ఒక్కసారి తమ సెల్‌ఫోన్‌ల ద్వారా క్లిక్‌మనిపించి మీడియాకు విడుదల చేశారు. దీనిపై ఉన్నతాదికారులు డిడి స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అందించాల్సిన మెనూలో కూడా అక్రమాలు చేస్తూ పాఠశాలల ఉపాధ్యాయ బృందం, వార్డెన్ లతో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీని వలన ప్రభుత్వానికి నష్టం రావడమేకాకుండా విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్ తో ఆటలాడుకుం టున్నారని అన్నారు. వెంటనే ఉన్నత శాఖ అధికారులు స్పందించకపోతే అన్ని ఆశ్రమాలలో నిఘాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నవీన్ ఉన్నారు.

# యాదవ సమాజానికి దిక్సూచి శ్రీహరి యాదవ్



కామేపల్లి, ప్రభాతవార్త: రాజకీయాలకతీతంగా వర్గాలకతీతంగా యాదవుల కోసం అహర్నిశలు కృషి చేసి కొద్ది కాలంలోనే యాదవుల్ని చైతన్యవంతం చేసి జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆకస్మాత్తుగా కీర్తిశేషులై యాదవ సమాజానికి దిక్సూచిగా నిలిచిపోయిన చిత్తారి శ్రీహరి యాదవ్ సేవలు మరువలేనివని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. చిత్తారు శ్రీహరియాదవ్ 11వ,వర్ధంతి సందర్భంగా బుధవారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మేకల మల్లిబాబు యాదవ్ ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం మల్లిబాబు యదవ్ మాట్లాడుతూ....చిన్న వయస్సులోనే యాదవులని చైతన్య పరిచి, అధిక జనాభా ఉన్న యాదవులకు రాజకీయాల్లో కూడా అధిక వాటా ఉండాలని, రాజకీయ అధికారం లేనిది అభివృద్ధి సాధించలేమని దృఢ సంకల్పంతో సంఘటిత పరచిన మహావ్యక్తి అని కొనియాడారు. నాకు వ్యక్తిగతంగా చేదోడువాదోడుగా నిలిచిన మంచి స్నేహితున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, అరిపిన్ని అశోక్, చింతల పెద్ద వెంకయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మాజీ ఉప సర్పంచి భూక్యా లాలు, జోగ్గూడెం సర్పంచ్ జర్పల భగవాన్, తురక బిక్షం, భూక్యా వీరన్న తదితరులు పాల్గొన్నారు.




## ఎఐకెఎంఎస్ రాష్ట్ర సభను జయప్రదం చేయండి



దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త: ఈనెల 14న కొత్తగూడెంలో జరిగే ఏఐకెఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సంఘ రాష్ట్ర నాయకులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సమావేశాలకు సంబంధించిన గోడప్రతులను మండలంలోని జమేదారుబంజర, గురవాయిగూడెం గ్రామాలలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం అనంతరం పాలకులు చేపట్టిన విధానాలు, జరుగుతున్న ఆర్థిక సామాజిక పరిణామాలు పరిస్థితులపై సమగ్రంగా చర్చించి అందుకు తగిన ప్రణాళిక నిర్మాణం రూపొందించి భవిష్యత్ కర్తవ్యాలను ఈ సమావేశంలో చర్చిస్తారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో అనేక మార్పులు వల్ల రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సందర్భంగా ఈ జనరల్ కౌన్సిల్ చాలా ప్రాధాన్యత సంతరించుకుందని అన్నారు. కావున రైతులు, వ్యవసాయ కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్స శ్రీను, సున్నం జగన్, కీసరి వెంకటేశ్వరావు, తామా కుమారి, కుంజా కాంతారావు, పాపారావు, సింగరాజు, ఊకే గంగమ్మ, కీసరి చిన్న వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలామృతం ప్లస్‌లో మంచి పోషకాలు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త: ఐసిడిఎస్ ద్వారా అందించే బాలామృతం ప్లస్‌లో మంచి పోషకాలు ఉన్నాయని సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వేదాంతపురం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు బాలామృతం ప్లస్ ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. అదే విధంగా కేంద్రం పరిధిలోని గర్భవతికి సీమంతపు వేడుక నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు మాత్రమే బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందని ఇది క్రమం తప్పకుండా వాడటం వలన 16 వారాలకు మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమిని శివశంకర్‌ప్రసాద్, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, పద్మ, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి, ఎఎన్‌ఎం సుజాత, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలకు తరలివెళ్ళిన విద్యార్థులు




కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జరుగుతున్న పీడీఎస్‌యు 22వ, రాష్ట్ర మహాసభలకు కామేపల్లి, కారేపల్లి మండలాలకు చెందిన విద్యార్థులు బుధవారం తరలివెళ్ళారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఎన్వీ రాకేష్ మాట్లాడుతూ....విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రీయింబర్స్‌మెంట్ వేతనాలను విడుదల చేయాలని పేర్కొన్నారు. లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మానస, తరుణ్, అఖిల్, బసవయ్య, చైతన్య, రాజేష్. శ్రీకాంత్, గణేష్ తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## 9న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త: కామేపల్లి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంను ఈ నెల 9న ఎంపీపీ బానోత్ సునీతరాందాస్ అధ్యక్షతన ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా బుధవారం తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించటం జరుగుతుంద˘న్నారు. ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను కూడ పరిశీలిం చడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్, సర్పంచులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలి కోరారు మండల అధికారులు ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలన్నారు.

## సురక్షితమైన ప్రయాణానికి ఆర్‌టిసిని ఆదరించండి : రీజినల్ మేనేజర్

గుండాల, డిసెంబరు 7 ప్రభాతవార్త : సురక్షితమైన ప్రయాణానికి ప్రయాణికులు ఆర్‌టిసి బస్సుల్లోనే ప్రయాణం చేయాలని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏస్తారు ప్రభులత అన్నారు. మండల కేంద్రంలో బుధవారం గ్రామపంచాయితీ ఆవరణలో ప్రజలవద్దకు ఆర్‌టిసి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆర్‌టిసి అనేక కష్ట నష్టాలకు ఓర్చి ప్రజలకు సేవలందిస్తున్నదన్నారు. రహదారి ఉన్నా లేకున్నా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రయాణికులు అర్‌టిసి కంటే ఎక్కువగా ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం కొనసాగిస్తున్నారని అది అంత సురక్షితం కాదన్నారు. ఆక్యుఫెన్సీ రాకున్నా నష్టాల్లో ఉన్నా బస్సు సర్వీసులను నడిపిస్తున్నామన్నారు. ప్రజలు అర్‌టిసిని ఆదరించి ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ఉండాలన్నారు. ఇల్లెందు నుండి గుండాలకు రోజుకు 8 సర్వీసులను నడుపుతున్నామని ఆర్‌టిసి బస్సుల్లో ప్రాణం ఎంతో సురక్షితమన్నారు. అనంతరం ఎంపిపి ముక్తి సత్యం మాట్లాడుతూ ఖమ్మం-గుండాలకు ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రారంభించాలని ఇల్లందు నుండి వయా గుండాల మీదుగా మేడారంకు ఆర్‌టిసి సర్వీసులను నడపాలన్నారు. గుండాలకు మహబూబాబాద్ బస్సులను నడిపే విధంగా ఆర్‌టిసి అదికార్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ డిఎం బాణాల వెంకటేశ్వరావు, రామయ్య, సామెల్, జావెద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం ఇవ్వరు...రైతుబంధు రాదు

**-ఆరేళ్లైయినా అందని నష్టపరిహారం-కలెక్టర్ గారూ.. ఇదెక్కడి న్యాయం..?-బాధితుల గోడు**

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 7*

ఎన్నో నెలలుగా నష్టపరిహారం కోసం మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్న మా గోడును పట్టించుకునే నాదుడే లేడు. పరిహారం కోసం పడిగాపులు కాస్తున్నా మా పరిసి _తి ఏంటి..ఇదెక్కడి నా య్యయం అంటూ బాధిత రైతులు జిల్లా కలెక్టర్ సారును వేడుకుంటున్న వైనమిది... చెక్‌డాం నిర్మాణం కోసం సేకరించిన భూములలో మిగతా భూములను కూడా తొలగించటంతో రైతుబంధు రావటం లేదని బాదిత రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండల పరిదిలోగల గేటుకారేపల్లి, విశ్వనాదపల్లి, కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీలకు సంబందించి 61 మంది రైతుల నుండి 41 ఎకరాల 31 కుంటల భూమిని చెక్‌డాం నిర్మాణం కోసం రూ. 5కోట్లకు పైగా నిధులతో చెక్‌డాం నిర్మాణం పూర్తిచేసారు. కాల్వలకు రైతులకు నష్టపరిహారం అందించే క్రమంలో రూ. 30 కోట్లు మంజూరి చేసారు. చెక్‌డాం నిర్మాణం కోసం 2016లో అప్పుడు మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు హామీతో రైతులు భూములను ఇచ్చారు. చెక్‌డాం నిర్మాణం పూర్తయి 6 సంవత్సరాలు గడిచినప్పటికీ రైతులకు నేటికి నష్టపరిహారం చెల్లించలేదు. ఇదిలా ఉండగా రైతులు చెక్‌డాం నిర్మాణం కోసం ఇచ్చిన భూములతోపాటు తమకున్న మిగిలిన భూములను సైతం రికార్డులనుండి తొలగించటంతో రైతుబంధు పథకం ఆ రైతులకు వర్తించటం లేదు. చెక్‌డాం కోసం ఇచ్చిన భూములను తొలగించి మిగతా వాటికైనా రైతుబంధు వర్తించదా అని ఎంఆర్‌ఓ కార్యాలయం చుట్టూ రైతులు తిరుగుతున్నారు. నష్టపరిహారం కింద తాతా నాగేశ్వరరావు పేరు మీద టోకెన్ నంబరు 517121తో 19.6.2020లో రూ. 3కోట్ల 11 లక్షల 42వేలను ఫైనాన్స్ శాఖకు పంపారు. దీనికి సంబందించి ఇప్పటివరకు డబ్బులు విడుదల కాలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు పరిహారం ఇవ్వకపోగా ఉన్న భూములను నిలుపుదల చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. శుక్రవారం మండల రెవిన్యూ కార్యాలయానికి వచ్చిన తాతా నాగేశ్వరరావు, ముత్తయ్య , ఓ మహిళారైతు తమ వద్దనున్న పట్టాదారు పాసుపుస్తకాలు చూపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కలెక్టర్ గారు ఈ విషయంలో జోక్యం చేసుకుని మాకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు మిగతా భూములకు సంబందించి తొలగించిన భూములను పట్టాదారు పాసుపుస్తకంలో చేర్చి రైతుబంధు అమలు చేయాలని కోరుతున్నారు.

**ఎంపిపి సమావేశంలో ప్రస్తావన**

మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో జరిగిన ఎంపిపి సమావేశంలో రైతుల నష్టపరిహారానికి సంబందించిన అంశాన్ని ఎంఎల్‌సి తాతా మధుసూధన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నో ఏళ్లుగా రైతులకు సంబందించి చెక్‌డాం ఏర్పాటులో నష్టపరిహారం చెల్లించడంలో జరిగిన జాప్యంపై ఎంఎల్‌సి మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు



*వైరా,డిశెంబర్07,ప్రభాతవార్త:*

వైరాలో 5వ వార్డులో సాయిబాబా మందిరంలో, వేద పాఠశాలలో దత్తసాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దత్త్రాత్రేయ జన్మదినాన్ని మార్గదిశ పౌర్ణమి రోజున దత్త్రాత్రేయ జయంతి జరుపుకుంటారు. దత్త్రాత్రేయ జయంతి రోజున తెల్లవారుజామున భక్తులు నదిస్నానం, ఏటి స్నానం చేస్తారు.ద త్త్రాత్రేయుని షాడోపచారంతో పూజిస్తారు. జపధ్యానాలకు ఈ రోజు ప్రాముఖ్యత ఇస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండి సాయంత్రం భోజనం చేస్తే మంచిదని పరిగణిస్తారు. అది పవిత్రమైన రోజుగా పరిగణించబడుతుంది. ఆత్రి మహాముని మహా ప్రతిభ అనసూయ సంతానమే దత్త్రాత్రేయుడని అంటారని, త్రిమూర్తులు అంటే బ్రహ్మవిష్ణు పరమేశ్వరుల అంశాలతో కూడిన అవతారం మూర్తిన అని అంటారని అర్చకులు ఆదిత్యశర్మ తెలిపారు. ఈ స్వామి వారిని ఆరాధిస్తే త్రిమూర్తులను ఆరాధించి నట్టేనని అన్నారు. సాయిబాబా మందిరంలో ఆలయ సెక్రటరీ రాయల నారాయణరావు, విజయలక్ష్మి దంపతులు పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండే భక్తులచే కలశములతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వేద పాఠశాలలో ప్రదోషకాలంలో సత్యసాయి బాబా వారికి పాదుకల పూజలు దత్త చరిత్ర రుద్ర పారాయణం కార్యక్రమం చేశారు. దత్త్రాత్రేయ వేడుకల్లో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, కృష్ణవేణి, ఏడునూతల శ్రీదేవి, కొప్పురావూరి ఝాన్సి, గజ్జల కృష్ణమూరినత, మణి దంపతులు, సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కమిటీ ట్రెజరర్ లగడపాటి బోస్, సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, వేదపాఠశాల గురువు సుబ్రమణ్యం, హనుమాయమ్మ, చింతోజునాగేశ్వరరావు, సీత దంపతులు, రుద్ర పారాయణం చేశారు. భక్తులు దత్త్రాత్రేయునికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి తీర్ధప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులయ్యారు.

## విద్యా సామర్థ్యాలు పెంపొందించేందుకు కృషి చేయాలి: కలెక్టర్ గౌతమ్



*వైరా,డిశెంబర్07,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యా సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. వైరాలోని రైతువేదికలో బుధవారం ప్రధానోపాధ్యాయులతో జరిగిన కలెక్టర్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తొలిమెట్లు విద్యా సామర్థ్యాలు పెంచాలని అన్నారు. విద్యనభ్యసించే విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అర్థమయ్యే విధంగా విద్యను నేర్పించాలని కోరారు. తద్వారా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల్లో ర్యాంకులు సాధించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యా సామర్థ్యాలను పూర్తిస్థాయిలో నేర్పించాలని అనాననరు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు మన బడి పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు రూ.100కోట్లు నిధులు మంజూరయ్యాయని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య కార్పొరేట్ విద్యకు ధీటుగా ఉండాలని, దానికి ప్రతిఒక్క ఉపాధ్యాయుడు తమవంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రవికుమార్, ఎంఈవోలు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మోదుగు శ్యామ్‌సన్, దుగ్గిరాల జయరాజు, నియోజకవర్గస్థాయి ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

*వైరా,డిశెంబర్07,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అయిన గండగలపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములునాయక్ మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొంటామని, దీనికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రం సబ్‌సెంటర్ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వార్డు కౌన్సిలర్ కర్నాటి నందిని, నాయకులు కర్నాటి హనుమంతరావు, బొల్లెపోగు శ్రీను పాల్గొన్నారు.




## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 7*

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూతనివ్వడమే కాక ప్రత్యేక శాఖను కూడా ఏర్పాటుచేస్తుందని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. భవిత కేంద్రాల ద్వారా వివిద రకాల వైద్యసేవలు అందుకుంటున్న పిల్లలు, దివ్యాంగులకు కారేపల్లిలో ఇల్లెందుకు చెందిన ఒక స్వచ్ఛంధ సంస్త ద్వారా బుదవారం అవగాహన కల్పించారు. దివ్యాంగుల తల్లింద్రులతోపాటు పిల్లలను ఉద్దేశించి ఎంపిడివో మాట్లాడుతూ చిన్నారుల సంరక్షణ కోసం ప్రబుత్వం భవిత కేంద్రాల ద్వారా ప్రతి వారం వైద్యసేవంలందించటంతో పాటు వారికి ఉపయోగపడే పరికరాలను కూడా అందించటం జరుగుతుందన్నారు. ఇళ్ల వద్ద దివ్యాంగుల సంరక్షణ చేపడుతున్న తల్లిదండ్రులు వారి మానసిక ప్రవృత్తికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి తల్లిదండ్రులిచ్చే ఓదార్పు, సహనమే రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మానసిక ఉల్లాసానికి అనుగుణంగా స్వచ్ఛంధ సంస్థ సహకారంతో వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, స్వచ్ఛంధ సేవా సంస్త ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 7*

సింగరేణి మండలం బాగ్యనగర్ తండా పంచాయతీలో జడ్పిటిసి నిధులు రూ. 5లక్షలతో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం జడ్పిటిసి వాంకుడోతు జగన్, భాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలలో అంతర రహదారులకు సిసి రోడ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపామన్నారు. పంచాయతీలకు శివారు గ్రామాలకు లింక్ రహదారులను పూర్తిగా సిసి రోడ్లతోనే ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పంచాయతీలో వివిధ రకాల నిదులతో చేపట్టిన సిసి రోడు , డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు చెప్పారు. పంచాయతీలకు విద్యుత్ బిల్లుల భారం అధికంగా మారిందని సింగరేణి సంస్థ ఇటీవల పంచాయతీలకు అందజేసిన 20 సోలార్ లైట్లకు అదనంగా మరో వంద సమకూరిస్తే విద్యుత్ బిల్లుల సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ బన్సీలాల్, పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తులశయ్యకు నివాళి అర్పించిన మదన్‌లాల్

*వైరా,డిశెంబర్07,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు గండపాడులో పొన్నేకంటి తులశయ్య మరణించిన వార్త తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బుధవారం గండగలపాడు వెళ్లి తులశయ్య భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో దొంతెబోయిన చింతయ్య, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, దొంతెబోయిన గోపి, సాదం సాయి, వల్లెపు రాము, గోరంట్ల అప్పారావు, పొన్నేకంటి కొండలరావు, పొన్నేకంటి నాగేశ్వరరావు, పూర్ణకంటి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## - తొలిమెట్టు కార్యక్రమంలో ఉపాధ్యాయులకు బోధనా మెళకువలు నేర్పిన కలెక్టర్

*కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం కల్లూరులో సుడిగాలి పర్యటన చేసి, పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమాల్లో భాగంగా కల్లూరులో పూర్తి కావచ్చిన డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణ పనులను, పల్లె ప్రకృతి వనాలను సంబంధిత అధికారులు, సర్పంచ్‌లు, పాలకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు బోధన మెళకువలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో



చదువుతున్న సంబంధిత పాఠ్యాంశాలకు సంబంధించి చదవడం, రాయటం క్షుణ్ణంగా వచ్చి ఉండాలని, అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని వివరించారు. అనంతరం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో జేసి మధుసూధన్‌రావు, డిఆర్ పిడిఏ పిడి విద్యాచందన, రెవెన్యూ అధికారులతో కలిసి సీలింగ్ భూములను పరిశీలించారు. అక్కడి



నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిఓ వీరస్వామి, ఆయా శాఖల అధికారులు, రైతు సమన్వయ సమితి నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, పాలకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిరామ ధ్యాన మందిరంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు

*కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని శ్రీ షిరిడి సాయి రామ ధ్యాన మందిరంనందు బుధవారం దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదన శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉదయం గం. 6.00ల నుండి దత్తాత్రేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనమా పూజలు, పంచామృతాభిషేకములు, 108 కలశ పూజలు 108 మంది దంపతులతో కలశాభిషేకాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిధిగా బమిడిపాటి రవి కృష్ణ శర్మ దత్తాత్రేయ చరిత్ర, దత్తుని యొక్క నియమావళి, పూజా కార్యక్రమాల విశిష్ఠత, గురు ప్రాధాన్యతలపై ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టీఆర్ఎస్



నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, ప్రధాన కార్యదర్శి బలరాం, ఆర్ధిక కార్యదర్శి బావాజి, శ్రీనివాసరావు, మురళి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జేసి

*కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్, డిఆర్‌డిఏ మల్లికా గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో శివాలయం నందు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జేసి మధుసూధన్‌రావు, డిఆర్‌డిఏ పిడి ఎం. విద్యాచందన తదితరులు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజేందర్, డిఎం స్వాములు, డిపిఎం మార్కెటింగ్ బి.దరగయ్య, ఏపిఎం యం.వెంకట రామారావు, సిసి వెంకటరావమ్మ, గ్రామ రైతులు పెద్దబోయిన మల్లేశ్వరరావు, వాసిన్ని నారాయణరావు, శివాలయం చైర్మన్ శివలీల,



కృష్ణా, విఓఏ పి. రామలక్ష్మి, మల్లికా గ్రామ సమాఖ్యలు, సభ్యులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలకు కెఆర్ఎల్ పార్ధివదేహం అందజేత

*మధిర, డిసెంబర్ 7, ప్రభాతవార్త :*

గుండెపోటుకు గురై మంగళవారం మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోట రవీంద్ర లక్ష్మీప్రసాద్ (55) పార్ధివదేహాన్ని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు. కేఆర్ఎస్ తీసుకున్న నిర్ణయం మేరకు కుటుంబ సభ్యులు మమత కళాశాల యాజమాన్యానికి అప్పగించారు. ఉపాధ్యాయునిగా 25ఏళ్ళుగా విద్యార్థులకు విద్యా బుద్దులను నేర్పిన ఆయన చివరకు తన పార్ధివదేహాన్ని కూడా మెడికల్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దానం చేయాలని నిర్ణయించుకోవడం ఆయన గొప్పదనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా మంగళవారం రాత్రి ఆయన స్వగ్రామం మధిర మండలం రాయపట్నంకు ఆఆయన పార్ధివ దేహాన్ని తీసుకురగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా|| వాసిరెడ్డి రామనాథం, వైద్యులు సతీష్ తెరాస నాయకులు డా|| కోటా రాంబబు, బొమ్మల రామ్మూర్తి, భరత్



విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, విద్యాలత, దంపతులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, పీఆర్టీయు, యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కెఆర్ఎల్ ప్రియమిత్రుడు టీఎస్ఎన్‌పిడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ వంగూరు మోహన్‌రావు, ఎంపీడీవో ఆల్బర్ట్, విప్లవ కుమార్ నివాళులర్పించారు.

## మత్స్య కార్మికులకు వృత్తి నైపుణ్య పరీక్ష

*మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు వెలుగురవి ముదిరాజ్ సూచనలతో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం మాడ్గులపల్లి మండలం ధర్మపురం గ్రామంలోని ముదిరాజ్ కుటుంబ సభ్యులతో నూతన మత్స్య పారిశ్రామిక సొసైటీ ఏర్పాటు చేయుటకు గాను వృత్తి నైపుణ్య పరీక్ష నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాశికం హనుమయ్య ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఉన్నటువంటి ప్రతి గ్రామంలో నూతన సొసైటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలను మత్స్య కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అధికారులతో పాటు తవిటి సైదులుముదిరాజ్, తవిటి లక్ష్మణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.




## షాఖాన్ ఫౌండేషన్‌కు ఎమ్మెల్యే సండ్ర చేయూత




*సత్తుపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆషాఖాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ, పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు చలి తీవ్రత దృష్ట్యా దుప్పట్లు, శాలువాలు పంపిణీ చేస్తుండగా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు చేయూతగా నిలిచేందుకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆషా ఖాన్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆషాఖాన్‌కు బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువాలు, దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో సేవా దాతృత్వంతో పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలకు ఎప్పుడు అండగా ఉంటామని, కరోనా విపత్కర సమయంలో సత్తుపల్లిలోని స్వచ్ఛంద సేవా సంస్థలు చేసిన సేవలు మరువలేనివని, ఎల్లప్పుడూ వారికి చేయూతగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టీఆర్ఎస్ నాయకులు షేక్ రఫి, మల్లూరు అంకమరాజు, వల్లభనేని పవన్, పెనుబల్లి మండల టీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావు పాల్గొన్నారు.

## వియం. బంజర్ సర్పంచ్ భర్త చందూనాయక్ అదృశ్యం

*పెనుబల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వీయం. బంజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ భూక్య పంతులి భర్త చందూ నాయక్ అదృశ్యమైనట్లు తెలిసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 5వ తేదీన పెనుబల్లి మండలం నుండి సుమారు 300 మంది షిరిడి యాత్రకు బయల్దేరి వెళ్ళారు. ప్రయాణంలో భాగంగా బుధవారం మహారాష్ట్రలో చందూనాయక్ ట్రైన్ దిగి గల్లంతైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సర్పంచ్ కుమారుడు టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. చందూనాయక్ అదృశ్యం పట్ల భార్య, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.



## రూపేష్‌కు ఎమ్మెల్యే సండ్ర ఆశీస్సులు



*పెనుబల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త*

సత్తుపల్లి శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన మండల పరిధిలోని భవన్నపాలెం గ్రామ ఎంపిటిసి చెలికాని జ్యోతి, నీలాద్రి బాబు దంపతుల కుమారుడు రూపేష్ వివాహ నిశ్చితార్ధ వేడుకలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, నీలాద్రి ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, చీకటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధిష్ట లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

## ఎమ్మెల్సీ తాతా మధు





**తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త):** ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి నిర్దిష్ట లక్ష్యం ఎంచుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు విదేశాలలో స్థిరపడారని ఆయన అన్నారు. మొదట విద్యార్థులు ఎమ్మెల్సీ తాతా మధుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి విగ్రహాన్ని అందించిన విగ్రహదాత పిండిప్రోలు గ్రామవాసి దొడ్డ చిన్న గురవయ్య సతీమణి నాగమణి ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ మధును కళాశాల స్టాఫ్ వెంకటేశ్వర్లు, మండల రైతు బంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ గురవయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, కళాశాల చైర్మన్ రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్, తాతా రవీందర్, పసలాది ముత్తయ్య, చామకూరి వెంకట్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సరస్వతి విగ్రహానందించిన దొడ్డ చిన్న గురవయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మానుకోటకు సిఎం రాక

**-మెడికల్ కళాశాల, కలెక్టరేట్ పనులను త్వరగా పూర్తి చేయాలి - సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం**

## మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, (ప్రభాతవార్త):** త్వరలో మహబూబాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి కేసిఆర్ రానున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల, కలెక్టరేట్ కార్యాలయాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కలెక్టర్ కె. శశాంక, జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు బిందు, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డితో కలిసి రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సిఎం చేతుల మీదుగా మెడికల్ కళాశాల, కలెక్టరేట్ కళాశాల ప్రారంభించబోతున్నామని, ఇప్పటికే మెడికల్ కళాశాలలో 100 ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలి పారు. అలాగే కళాశాలకు వెళ్లే రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగిం దని, దీంతో జిల్లాలో కార్పోరేట్ వైద్యం అందుబాటులోకి రావడం ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో అధి కారులు తనేశ్వర్, సూర్యనారాయణ, సుధాకర్, ఖుర్షీద్, పాల్గొన్నారు.

**సీతారామ ప్రాజెక్టుతో సస్యశ్యామలం**

జిల్లాలోని దోర్నకల్ మండల కేంద్ర శివారు ప్రాంతంలోని మున్నేరు వాగుపై నిర్మించిన సీతారామ ఎత్తిపోతల కెనాల్ బ్రిడ్జి పనులను జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు, జిల్లా కలెక్టర్ ఆంగోతు బిందుతో కలిసి రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని ప్రజలకు అందించాలని, ఈ ప్రాంతంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, స్వాతి బిందు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందొద్దు




**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 07, (ప్రభాతవార్త):** విద్యార్థులు పరీక్షల సమయంలో భయాందోళన చెందకుండా ఉండాలని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 నెలల పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు చేపట్టనున్న ప్రేరణ సదస్సుల ప్రచార సామాగ్రిని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యతోనే గౌరవం లభిస్తుందని, అందుకే విద్యతో పాటు మంచి నడవడికను పెంపొందించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ ఆంగోతు బిందు, సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్తో పాటు నాయకులు మూల మధుకర్ రెడ్డి, ఆంగోతు శ్రీకాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు



**కామేపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం పాతలింగాల గ్రామంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాంరెడ్డి గోపాల్రెడ్డి నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు.వేడుకలలో రామ్రెడ్డి గోపాల్రెడ్డి, జడ్పీటీసి బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, బి.రామచందర్ నాయక్, జిల్లా నాయకులు మద్దినేని రమేష్బాబు, ఇల్లందు టౌన్ మాజీ అధ్యక్షులు ఎస్కె జానీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఇల్లందు టౌన్ ప్రెసిడెంట్ దొడ్డ డేనియల్, ఇల్లందు రూరల్ అధ్యక్షులు పులి సైదులు, పోశం వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు రామ్రెడ్డి జగన్నాధరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్ కిన్నెర నాగయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, భూక్యా బాలు, చామంతుల విశ్వనాథం, నల్లమోతు వెంకటనర్సయ్య, బానోత్ సంతు, ఆలోత్ శివ, మాలోత్ భావ్సింగ్, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్కుమార్, లావుడ్యా వినోద్, లావుడ్యా సాయి, ఆలోత్ బావుసింగ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.వేడుకలను పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.నర్సింహారెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




## నర్సరీల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: సిఇవో



**నేలకొండపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీలలో నర్సరీల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ప్రజా పరిషత్ సిఇవో వి.అప్పారావు ఆదేశించారు. గ్రామ పంచాయతీల సర్పంచ్లు కూడా గ్రామ పంచాయతీలో నర్సరీలను పూర్తి చేయించాలని ఆయన చెప్పారు. బుధవారం బోదులబండ, నేలకొండపల్లి, అనాసాగరం గ్రామ పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హమీ పథకం పనుల పరిశీలనలో భాగంగా ప్లాంటేషన్లు, పల్లెప్రకృతివనం, నర్సరీ లను ఆయన సందర్శించి పరిశీలించారు. వచ్చే శనివారం నాటికి నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన చెప్పారు. బ్యాగ్లలో మట్టి నాణ్యతను ఆయన పరిశీలించి తగు సూచనలు చేసారు. నర్సరీ బ్యాగ్లలో కావలసిన విత్తనములు నాటుటకు గ్రామ సర్పంచ్లు, కార్యదర్శులు నాణ్యత కలిగిన విత్తనములు కొని నాటాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీనివాసరావు, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఇజిఎస్ ఈసి శేషగిరిరావు, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గూడెల్లికి మాతృవియోగం



**నేలకొండపల్లి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** నేలకొండపల్లి గ్రామంకు చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు గూడెల్లి శ్రీనివాస్ మాతృవియోగంకు గురైనారు. గూడెల్లి శ్రీనివాస్ మాతృమూర్తి గూడెల్లి సరోజిని (65) మంగళవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల వీరయ్య, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్.ఖే.షరీఫుద్దీన్ బుధవారం మాతృవియోగంకు గురైన గూడెల్లి శ్రీనివాస్ను పరామర్శించి సంతాపం తెలిపారు.

## త్వరలో 10 ఎకరాల స్థలంలో జిల్లా కోర్టు నిర్మాణం

## - జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, డిసెంబర్ 07, (ప్రభాతవార్త):** జిల్లా కేంద్రంలో అతి త్వరలో సుమారు 10 ఎకరాల స్థలమును నూతన జిల్లా కోర్టు భవన నిర్మాణం కొరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి. మాధవి దేవి జిల్లా కలెక్టర్ కె. శశాంకను ఆదేశించగా అందుకు జిల్లా కోర్టు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తి మాధవి దేవి ఆన్లైన్ ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పి. వసంత్పాటిల్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, డిఎస్పీ సదయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవి కుమార్, ప్రధాన కార్యదర్శి సంద కృష్ణ, తహశీల్దారు నాగభవాని, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, పిపిలు, జిపిలు, కోర్టు సిబ్బంది, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# న్యూట్రీ కిట్లు పంపిణీలో అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:

కేసీఆర్ న్యూట్రీ కిట్లు పంపిణీలో గర్భిణీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేఉయాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నుంచి కేసీఆర్ న్యూట్రీ కిట్లు పంపిణీ కార్యక్రమంపై వైద్య, రెవెన్యూ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అతి త్వరలో సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నందున అదే రోజు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో న్యూట్రీ కిట్లు పంపిణీ కార్యక్రమం రంగరంగ వైభవంగా చేపట్టే విధంగా ఏర్పాట్లు చేఉయాలని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం ప్రజా ప్రతినిధులకు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలతో కిట్లు భద్రపర్చాలని వైద్యాధికారులను ఆదేశించారు. మన జిల్లాలో 7360 మంది గర్భినీలకు కిట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గర్భిణీలకు ఆ్రపథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకురావడానికి 102 వాహనాలను



వినియోగించు కోవాలని, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారు చేఉయడం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్‌వో డాక్టర్ దయానందస్వామి, ఉప వైద్యాధికారి సుకృత, వైద్యాధికారులు సుజాత, చేతన్ పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# త్వరలో జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన

**- బీఆర్ఎస్ కార్యాలయం,**

**కలెక్టరేట్ ప్రారంభోత్సవం**

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:




త్వరలో జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన ఖరారు కానుందని, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంతో పాటు జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవం చేస్తారని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రైటర్‌బస్తీలో ఉన్న పార్టీ కారార్యలయాన్ని ఆయన పరిశీలించారు. అన్ని పనులు పూర్తి అయ్యాయని, ప్రారంభోత్సవం ఒక్కటే మిగిలి ఉందన్నారు., సీఎం చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభోత్సవానికి సకల హంగులతో ఏర్పాట్లు జరుగుతున్నాయని, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించుకోవడానికి బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాలను నిర్మించుకోవడం జరుగుతుందన్నారు., సుమారు వెయ్యి మందికి పైగా కార్యకర్తలు కూర్చునేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రేగా పీఏలు చందా హరికృష్ణ, మహేశ్వరం సాయినాథ్, కర్నె మురళి, నాయకులు అన్వర్, మోరె భాస్కర్, యాంపాటి సందీప్‌రెడ్డి, మట్టపల్లి సాగర్ యాదవ్, సుగ్యాల శ్రీకాంత్, గుమ్మడివెల్లి సాయి, మహ్మద్ ఆదాంలు పాల్గొన్నారు.



# టీయుడబ్ల్యుజె నగర మహాసభలో మూడు కమిటీల ఎన్నిక

ఖమ్మం, డిసెంబర్ 7, ప్రభాతవార్త :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) ఖమ్మం నగర మహాసభలు టీఎన్జీవో భవనంలో బుధవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సభలకు జర్నలిస్టులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సభలో ప్రధానంగా ఖమ్మం నగర నూతన కార్యవర్గం, ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం, అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో 3కమిటీలను ఎంపిక చేయడం జర్నలిస్టులలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

**- నగర నూతన కార్యవర్గం**

నగర నూతన కార్యవర్గంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, కోశ్యాధికారిగా సరస్వతీభట్ల శ్రీధర్‌శర్మ, ఉపాధ్యక్షులుగా హరీష్, కృష్ణ, టీఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా మాదినేని శ్రీనివాస్, పాశం వెంకటేశ్వర్లు, నూకల రామచంద్రమూర్తి,



ఉత్కంఠం శ్రీనివాస్, జక్కుల వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, ఏర్పుల నాగేశ్వరరావు, ఏలేటి వెంకట్‌రెడ్డి, మూల జీవన్‌రెడ్డి, పానకాలరావు, యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**- ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక**

ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గుద్దేటి రమేష్‌బాబు, షేక్ జానీ పాషా, కోశాధికారిగా కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులుగా ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బిక్కి గోపి, మందలు వెంకటేశ్వర్లు

**- ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ**

ఖమ్మం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా యలమందల జగదీషన, కరీష, అశోక్, కోశాధికారిగా మందుల ఉపేందర్, ఉపాద్యక్షులుగా సాయికార్తీక్, ఫయాజ్, బోర్డు రాజు, సహాయ కార్యదర్శులుగా గోపి, కిరణ్, కార్యవర్గ సభ్యులుగా ఎం శివకృష్ణ తదితరులును మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



